

2వ పేజీలో...

# ఆస్పత్రా... పందుల దొడ్డా

**జీజీహెచ్‌లో పడకేసిన పారిశుద్ధ్యం**

**యేధేచ్ఛగా సంచరిస్తున్న పందులు**

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, మార్చి 12:

జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లో పారిశుద్ధ్యం పడకేసింది. నిత్యం వందలాది మంది వివిధ

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 13, మార్చి 2026 16 పేజీలు



2 లో..

# పదవి అలంకారం కాదు.. బాధ్యత

**మంత్రి కొండ సురేఖ**

**మహిళా సర్పంచులే అధికారాన్ని వినియోగించాలి**

గీసుగొండ, మార్చి 12 ప్రభాతవార్త

రాజకీయాల్లో పదవి అనేది అలంకారం కాదు, ప్రజలకు సేవ చేసే బాధ్యత అని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ప్రజాసేవలో చురుకుగా పనిచేసి గ్రామాభివృద్ధిలో గుర్తింపు పొందాలని ఆమె పిలుపు నిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మరియా పురం గ్రామం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు కోసం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ల ద్వారా ఎన్నికైన సర్పంచులు నామమాత్రంగా ఉండి, వారి భర్తలు అధికారాన్ని వినియోగించడం సరైంది కాదన్నారు. మహిళా ప్రజాప్రతినిధులే తమ అధికారాన్ని స్వయంగా వినియోగిస్తూ గ్రామాభివృద్ధిలో ముందుండాలని సూచించారు."ప్రోటోకాల్ మీది.. సంతకం మీది.. అధికారం కూడా మీదే ఉండాలి" అంటూ మహిళా సర్పంచులకు ధైర్యం చెప్పారు. సర్పంచులు కార్యాలయాలకే పరిమితం కాకుండా గ్రామాల్లో ఎక్కువ సమయం గడిపి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని మంత్రి సూచించారు. అంగన్‌వాడీల, పాఠశాలలను తరచూ పర్యవేక్షిస్తూ విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను పరిశీలించాలని తెలిపారు. ప్రతి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత పంచాయతీగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా గ్రామాల్లో



2 లో..

# జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీస్ వ్యవస్థ ఉందా..!

**-అవస్థలు పడుతున్న వాహనదారులు**

**-చెట్టునీడలో కాలక్షేపం చేస్తున్న సంబందిత అధికారి**

**-నిర్లక్ష్యపు నీడలో ట్రాఫిక్ వ్యవస్థ**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలతో వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్తలు పడుతుంటే సంబందిత అధికారులు మాత్రం తమకేమి పట్టనట్టు చెట్టునీడలో కాలక్షేపం చేస్తున్నారు. ప్రజలు ఉదయం డ్యూటీలకు వెళ్లే సమయంలో రద్దీ కాస్తా ఎక్కువ అవడంతో వాహనదారులు ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇక్కట్లు పడుతున్నారు. జిల్లాకేంద్రంలో అసలు ట్రాఫిక్ వ్యవస్థ ఉందా అని పలువురు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్ కూడలీ రైల్వే స్టేషన్ సమీపంలో ప్రతిరోజు ఉదయం ట్రాఫిక్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 8గంటల నుండి



2 లో..

# సెటిల్‌మెంట్ల కోసం ఇటుకబట్టీలపై తెర వెనుక కుట్రలు..?

**-బట్టీలపై ఎల్‌టిఆర్ కేసుల వెనుక ఉన్నదెవరు..?**

బయ్యారం,మార్చి12,ప్రభాతవార్త:

బయ్యారం మండలంలో గత 40సంవత్సరాల నుండి ఉపాధి కోసం ప్రభుత్వాల సహాయం లేకున్నా కొంతమంది వ్యాపారులు జీవనోపాధి కోసం వందల మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తూ ఇటుక బట్టీలను చిన్నతరహా పరిశ్రమ తరహా నెలకొల్పి మనుగడ సాగిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో మునుపెన్నడూ లేని విధంగా ఇటుకబట్టీలపై కొన్ని అరాచక శక్తులు పెన్ను ముసుగులో బట్టీల మనుగడను దెబ్బతీసే విధంగా బట్టి నడిపే



## పదవి అలంకారం కాదు బాధ్యత

### మొదటి పేజీ తరువాయి..

పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి కోరారు. గ్రామాలలో చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా శుభ్రత పాటించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. చెట్లను నాటడం, పచ్చదనాన్ని పెంచడం ద్వారా గ్రామాలను స్వచ్ఛంగా, ఆరోగ్యకరంగా మార్చాలని సూచించారు. వార్డు సభ్యులతో సమన్వయం పాటిస్తూ అందరినీ కలుపుకుని పోతేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. తాను ఒక సాధారణ ఎంపీటీసీగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి నేడు మంత్రి స్థాయికి చేరుకున్నానని సురేఖ గుర్తు చేశారు. కష్టపడి పనిచేసే వారికి రాజకీయాల్లో గుర్తింపు తప్పకుండా లభిస్తుందని తెలిపారు. సమావేశాలు కేవలం కాలక్షేపం కోసం కాకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా మారాలని ఆకాంక్షించారు. ఆదర్శ గ్రామంగా పేరొందిన గంగదేవిపల్లి మాజీ సర్పంచ్, శిక్షణ నిపుణుడు కూసం రాజమౌళి అకాల మరణంపై మంత్రి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సభలో నిమిషం పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మేయర్ గుండు సుధారాణి, ఆర్డీవో సుమ, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీస్ వ్యవస్థ ఉందా..!

### మొదటి పేజీ తరువాయి..

సాయంత్రం 8గంటల వరకు విదుల్లో ఉండాల్సిన ట్రాఫిక్ అధికారులు అందుకు విరుద్ధంగా సమయపాలన పాటించడంలేదనే విమర్శలు ఉన్నాయి. మరల సాయంత్రం 6గంటల లోపే విదులు ముగించుకొని వెళ్తున్నట్లు సమాచారం.

రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాఫిక్ రద్దీ పెరుగడంతో ట్రాఫిక్ అధికారులు లేకపోవడంతో ప్రజలు ట్రాఫిక్‌లో చిక్కుకొని రైళ్లు అందకుండా పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఒకవైపు వాహనదారులు రోడ్లపై ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మరోపక్క ట్రాఫిక్ అధికారి మాత్రం చెట్టునీడలో కాలక్షేపం చేస్తున్నారు. తమను ప్రశ్నించే వారు ఎవరు లేరనట్లుగా అధికారులు వ్యవహరించడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నెహ్రూ సెంటర్ నుండి తహశీల్దారు సెంటర్ వరకు బ్యాంకుల ఎదుట, ఆసుపత్రుల ఎదుట రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతుంటే సంబందిత అధికారుల జాడ మాత్రం లేదు. ఇప్పటికైనా జిల్లా కేంద్రంలో ట్రాఫిక్‌ను సక్రమ మార్గంలో పెట్టి వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## సెటిల్‌మెంట్ల కోసం ఇటుకబట్టీలపై తెర వెనుక కుట్రలు..?

### మొదటి పేజీ తరువాయి..

వ్యాపారుల మనుగడ లేకుండా చేసే విధంగా ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటుక బట్టీలు నడిపే వారు రైతుల భూములను లీజుకు తీసుకొని నాలా కన్వర్షన్ అనుమతి తీసుకొని ఇటుక బట్టీ పనులు చేస్తున్నారు. కొంతమంది మీడియా ముసుగులో చలామణి అవుతున్న వ్యక్తులు లీజుకిచ్చిన రైతుల వద్దకు వెళ్లి నీవు ఎలా లీజుకు ఇచ్చావు, అలా ఇవ్వకూడదని తెలియదా అంటూ వారిని భయబ్రాంతులకు గురిచేస్తున్నట్లు సమాచారం. బట్టీలు నడువకుండా చేయాలని తెరచాటున కొంతమందిని నియమించుకొని అధికారుల వద్దకు పంపి ఎల్‌టిఆర్ కేసులతో ఉసిగొలుపుతూ వారి పబ్బం గడుపుకుంటున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఇటుకబట్టీలతో మండలం లోని కూలీలకు పత్యక్షంగా, పరోక్షంగా అనేక మందికి జీవనోపాధి కలుగుతుంది. అంతేగాకుండా ప్రభుత్వానికి పన్నుల రూపంలో సంవత్సరానికి కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది. కొత్తపేట సంతలో వారంతపు సంత వలన లక్షల రూపాయల్లో లావాదేవీలు జరుగుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం బయ్యారంలో మండలంలో ఇటుక అనుకూలంగా లభ్యం అవుతుంది. దీనిని జీర్ణించుకోలేని కొంతమంది మీడియా ముసుగులో తమ పెన్నుకు పవర్ ఉందంటూ అధికారుల వద్దకు వెళ్లి ఇటుక బట్టీ యాజమాన్యాలకు ఫోన్‌లు చేయించి సెటిల్‌మెంట్ కార్యకలాపాలకు ఊతమిస్తున్నట్లు మండలంలో గుసగుసలాడుతున్నాయి. చిన్నతరహా ఇటుక బట్టీల వలన ఎవరికి నష్టం వాటిల్లుతుందో అర్థం కావడం లేదని బట్టీల యాజమాన్యం వారు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నడుస్తూ ఉంటే అధి అధికార యంత్రాంగం చూసుకోవాలి. కొంతమంది మీడియా ముసుగు వ్యక్తులకు వారు అడిగినంత ఇవ్వలేదని బెదిరింపుల పర్వం కొనసాగిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా బట్టీల వారి దగ్గర నుండి లబ్ధి పొందిన వ్యక్తులు బయ్యారం మండలంలో ఇటుక బట్టీల పరిశ్రమ లేకుండా చెయ్యాలనే తలంపుతో వారిపైనే అక్రమ ఎల్ టి ఆర్ కేసులు పెట్టించి వ్యాపారులను భయబ్రాంతులకు గురిచేస్తున్నట్లు పలువురు వ్యాపారులు ఆరోపణలు చేస్తుండడం మండలంలో తీవ్ర కలకలం రేపుతుంది. మండలంలో ఏ వ్యాపారులకు లేని ఎల్ టి ఆర్ కేసులు ఇటుక బట్టీల వ్యాపారుల మీదే ఎందుకో మిలియన్ డాలర్ల ప్రశ్న.

## ఆస్పత్రా... పందుల దొడ్డా

### మొదటి పేజీ తరువాయి..

అనారోగ్య సమస్యలతో వచ్చి చికిత్స చేయించుకునే ఆస్పత్రికే అపరిశుభ్రం అనే రోగం పట్టుకుంది. జిల్లాతో పాటు పెద్దపల్లి, ములుగు జిల్లాల నుంచే కాకుండా మహారాష్ట్రకు చెందిన సిరోంచ వంటి ప్రాంతాలకు చెందిన రోగులు, బాలింతలు వైద్యం కోసం జీజీహెచ్‌కు వస్తుంటారు. ప్రతి నెలలో పదుల సంఖ్యలో ఆస్పత్రిలో సర్జరీలు, డెలవరీలు జరుగుతున్నాయి. అటువంటి ఆస్పత్రిలో మెరుగ్గా ఉండాల్సిన పారిశుద్య కార్యక్రమాలు పూర్తిగా పట్టుతప్పాయి. ఆస్పత్రి ఆవరణలో పెరుకుపోయిన చెత్తచెదారంతో దుర్గద్దం వెదజల్లుతుంది. పారిశుద్య కార్యక్రమాల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తుండటంతో పెరుకుపోయిన చెత్త కారణంగా వచ్చే ఈగలు, దోమలు, ఎలుకలతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు ఆస్పత్రి ఆవరణంలో పందులు యేధేచ్ఛగా సంచరిస్తూ రోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఆస్పత్రికి వచ్చే రోగుల బంధువులు తిండి పదార్థాలను విచ్చలవిడిగా పారేస్తున్నారు. ఆస్పత్రిలో అక్కడక్కడ డస్ట్‌బిన్స్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఎప్పటినుంచో ఉన్నప్పటికి ఇప్పటివరకు పట్టించుకున్న నాధుడే లేడు. ఆస్పత్రిలో సిబ్బంది పనితీరును పర్యవేక్షించాల్సిన సూపరిటెండెంట్ తనకేంపట్టనట్లు వ్యవహరిస్తుండటంతో సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

## శాంతియుత వాతావరణంలో రంజాన్ పండుగ జరుపుకోవాలి..

**-విద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు**

**-మహదేవపూర్ పీస్ కమిటీ సమావేశంలో కాటారం డిఎస్పీ సూర్యనారాయణ**

మహదేవపూర్, మార్చి 12, ప్రభాతవార్త

రంజాన్ పండుగను కులమతాలకు అతీతంగా, శాంతియుత వాతావరణంలో




సోదరభావంతో జరుపుకోవాలని కాటారం డీఎస్పీ ఏ. సూర్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో రంజాన్ పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన 'పీస్ కమిటీ' సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..పండుగ పూట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా కులం, మతం లేదా వర్గాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టినా, అసత్య సందేశాలను ఫార్వార్డ్ చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అటువంటి వారిని గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, అందరూ చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. మహాదేవపూర్ సీఐ ఎన్. వెంకటేశ్వర్లు, మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలు సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మహాదేవపూర్ మండలంలోని హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చిన్ననాటి స్నేహితుల ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణం లోని ఇందిరా నగర్ కు చెందిన గుండెటి విజయ్ హైదరాబాదులో గత కొద్ది రోజుల కిందట జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా వారి కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు ఆర్థిక చేయూతను అందించి ఆ కుటుంబానికి భరోసా కల్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు కుటుంబ సభ్యులను కలిసి 45,100రూపాయల నగదును చిన్ననాటి మిత్రులు, మిత్ర బృందం చేశారు. విజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రడాగా సానుభూతి ఉంటారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు మూసుకు తిరుపతిరెడ్డి, సంబోజి సునీల్, బట్టు రాజు, తుమ్మ శీను, నల్లి శేఖర్, అనిల్, బత్తుల నర్సింగం, అంజి, శ్రావణ్, మధు, మహేష్, సతీష్, బాలి వేణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 13 న మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 13 నుండి మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు ఉదయం 9:30 నుండి నిర్వహిస్తామని మండల విద్యాధికారి పి మోహన్ తెలిపారు. చొప్పదండి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మూడో తరగతి చదువుతూ 1.9.2017 నుండి31.8.2018 మధ్యలో జన్మించి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలకు అర్హులు. తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ కు పంపడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9:30 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు చొప్పదండి మైదానంలో మండల ఎస్జిఎఫ్ సెక్రటరీ కే కృష్ణ వద్ద రిపోర్టు చేయాలని సూచించారు

## వివాహానికి ఇప్పశ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాట్నాపల్లి గ్రామంలోని ఒక నిరుపేద వివాహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండగట్టు ఉత్సా కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయుటలు అందించారు ఈ మేరకు సందన వేణి లక్ష్మీ మ్మ మల్లయ్య దంపతుల కూతురు రవళి వివాహ వేడుకలకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రత్యేకంగా అభినందించారు

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, ప్రభాతవార్త :



మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హైదరాబాద్ గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు.

# గంజాయి అక్రమ రవాణా పై పోలీసుల ఉక్కు పాదం

**రూ 65 వేల విలువ గంజాయి పట్టివేత**

**ఇద్దరి అరెస్ట్. ..సి ఐ మల్లేష్.**

చిట్యాల, మార్చి 12 ప్రభాతవార్త :

గంజాయి అక్రమ రవాణా పై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నారు. జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ ఈ విషయమై జిల్లా, మండలాల పోలీస్ అధికారులకు పకడ్బందీ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో గురువారం అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ మల్లేష్ పూర్తి వివరాలను వెల్లడించారు. సీసీ ఎస్ టీం, స్థానిక పోలీసులు సంయుక్తంగా మండల కేంద్రంలోని శివాజీ విగ్రహ చౌక్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. తనిఖీల సందర్భంగా మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన పోతుల నర్సింగరావు (57), పల్లేర్ల మధుకర్ (43)లు ద్విచక్ర వాహనంపై వెళుతూ అనుమానాస్పదంగా కనిపించారని పేర్కొన్నారు. వారిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేపట్టగా వారి వద్ద కిలో 300 గ్రాముల నిషేధిత గంజాయి లభ్యమైనట్లు చెప్పారు. గంజాయి విలువ సుమారు 65 వేలు ఉంటుందని తెలిపారు. గంజాయితోపాటు, ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇద్దరిని అరెస్టు చేసి, నిందితులపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచిన అనంతరం రిమాండ్ కు పంపినట్లు సీఐ మల్లేష్ పేర్కొన్నారు. అనంతరం సీఐ మల్లేష్, ఎస్సై పోచంపల్లి సతీష్ లు మాట్లాడుతూ నిషేధిత గంజాయి , ఇతర మారకద్రవ్యాల అక్రమ విక్రయాలపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఇలాంటి నేరాలపై ప్రత్యేక నిఘా నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. యువత మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలపై ప్రజలు నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించాలని వారు కోరారు. నిషేధిత మారకద్రవ్యాల అక్రమ రవాణా జరిగితే 8712658111 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని, లేదా 100 కు కాల్ చేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాను నిషేధిత మారకద్రవ్యాల నిర్మూలన మార్చేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపారు. సమావేశంలో రెండవ ఎస్సై హేమలత కానిస్టేబుల్స్ ఉన్నారు.

# భర్త మందలించాడని భార్య ఆత్మహత్య...

**-పరకాల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**

**-కూలీల ముందే కొట్టాడని మనస్తాపం...!**

**-గడ్డి మందు తాగి వివాహిత బలవన్మరణం..**

మహముత్తారం, మార్చి 12, ప్రభాతవార్త

భర్త మందలించాడనే మనస్తాపంతో గడ్డి మందు సేవించిన ఓ వివాహిత చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచిన విషాద సంఘటన రేగొండ మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రేగొండ గ్రామానికి చెందిన ఎడ్ల సురేష్‌కు, నల్లవేణి అమృత కుమార్తె లక్ష్మికి సుమారు 20 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వివాహం తర్వాత సురేష్ తన అత్తగారి ఊరు అయినా స్థంభంపల్లి(పీకే)లో ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా, ఈ నెల 11వ తేదీన (బుధవారం) ఉదయం 5 గంటలకు లక్ష్మి కూలీలను వెంటబెట్టుకొని తమ మిరప తోటలో పని కోసం వెళ్ళింది. భర్త సురేష్ తోటకు ఆలస్యంగా రావడంతో వారిద్దరి మధ్య చిన్నపాటి గొడవ జరిగింది. ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన సురేష్, అక్కడే ఉన్న కూలీల ముందే భార్య లక్ష్మిని కొట్టాడు. అందరి ముందు భర్త తనను కొట్టాడన్న అవమానాన్ని భరించలేకపోయిన లక్ష్మి, తీవ్ర మనస్తాపానికి గురై తోటలో ఉన్న గడ్డి మందును సేవించింది. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం పరకాలలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో లక్ష్మి గురువారం ఉదయం 8 గంటలకు మృతి చెందింది. తన కుమార్తె చావుకు అల్లుడు సురేష్ వేధింపులే కారణమని మృతురాలి తల్లి నల్లవేణి



అమృత పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహముత్తారం ఎస్సై మహేందర్ కుమార్

## 16న స్పోర్ట్స్ పాఠశాలలో అడ్మిషన్ కొరకు క్రీడా పోటీలు

నర్సంపేట,మార్చి 12, ప్రభాతవార్త



ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 16న నర్సంపేట పట్టణంలోని ఉన్నత పాఠశాల బాలుర ల లో స్పోర్ట్స్ పాఠశాలలలో అడ్మిషన్ ఎంపిక కు క్రీడా పోటీలు ఉంటాయని మండల విద్యాధికారి కొర్ర సారయ్య గురువారం వెల్లడించారు. గతంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు స్పోర్ట్స్ పాఠశాలలో అడ్మిషన్ పొందుటకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని ఉన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు క్రీడా పోటీలకు సకాలంలో హాజరుకావాలని ఎంఈఓ పిలుపునిచ్చారు. హాజరయ్యే విద్యార్థులు ఆధార్, స్టడీ, జనన ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని కోరారు. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా అడ్మిషన్‌లను స్పోర్ట్స్ పాఠశాలలో పొందుతారని ఎంఈఓ సూచించారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త

చెన్నారావుపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు గురువారం పరీక్ష సామాగ్రిని అందించారు. ఇదే పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడు పోలేపల్లి రవి తన కుమారుడు పోలేపల్లి జయంతి వర్ధన్ జ్ఞాపకార్థం విద్యార్థులకు కుమారుడి పేరా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్స్ పరీక్షలకు కావలసిన సామాగ్రిని అందించి భరోసా కల్పించారు. పాఠశాల హెచ్ఎం పాపమ్మ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి దాతృత్వంతో ముందుకు వచ్చి సాయం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకొని పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. కాగా ఇటీవల మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ప్రధానోపాధ్యాయులు మానుపాటి పాపమ్మని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్, ఉమాదేవి, రజిని, అనుపమ, శ్రీనివాసరెడ్డి, తన్వీర్ కౌసర్, మంజుల నాన్ టీచింగ్ సిబ్బంది సునీల్, రాజశేఖర్, సంపత్, స్వామి, పాల్గొన్నారు.



## పాపయ్యపేట హైస్కూల్లో వీడ్కోలు సమావేశం



చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలో ని పాపయ్య పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాల యందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నృత్య ప్రదర్శన పాటలు కవితల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగినది పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ రావు అన్నారు. ఇప్పటివరకు పదవ తరగతి విద్యార్థులు ఇబ్బందులు లేకుండా ఆడుతూ పాడుతూ చదివారన్నారు. ఇకపై ఇంటర్మీడియట్ మీ జీవితానికి పునాది లాంటిది అందువల్ల విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సును ఎంచుకొని లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అలాగే విద్యార్థులు పాఠశాలలో చదివిన అనుభవాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పత్తి నరసింహారెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రజిత, పాఠశాల ఉపాధ్యాయులు, కృష్ణ మూర్తి, రమణారావు, హరి, బిక్షపతి, శ్రీనివాస్, మధు బాబు, నర్సింహా రాములు, షహీదా, అనిత, నరసింహా రాములు సునీత, బాలు తదితరులు పాల్గొన్నారు




## మల్లంపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

## .. ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి..

... మల్లంపల్లి, ప్రభాతవార్త:





ములుగు జిల్లా మల్లంపల్లి శివారులో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గుత్తూరు తండా గ్రామానికి చెందిన బానోతు ఈశ్వర్ (25) ట్రాక్టర్‌ను నడుపుతూ ఉండగా ఎదురుగా వచ్చిన ఇసుక లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మమ్మద్ గౌస్ పల్లి క్రషర్ నుంచి ట్రాక్టర్ ద్వారా డస్ట్‌ను తీసుకుని వెళ్తున్న ఈశ్వర్ మల్లంపల్లి శివారులోని శివం ఫంక్షన్ హాల్ సమీపానికి చేరుకున్నాడు. ఆ సమయంలో హైవే వన్‌వే కావడంతో ఎదురుగా వేగంగా వస్తున్న ఇసుక లారీ ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ తీవ్రంగా ధ్వంసమై ఈశ్వర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో స్థానికంగా విషాద వాతావరణం నెలకొంది.

## అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్..

**71 కరెంట్ మోటార్లు, రెండు వాహనాలు స్వాధీనం..**




వరంగల్ క్రైం మార్చి 12 ప్రభాతవార్త

వ్యవసాయ బావులు, కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను వరంగల్ సిసిఎస్ కమలాపూర్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. 7గురు నిందితుల నుండి 6,60,000 విలువ గల 71 కరెంట్ మోటార్లు, ఒక ఆటో ట్రాలీ, కారు, 3 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన నిందితుల్లో పెద్దపల్లి జిల్లా ఓదెల గ్రామానికి చెందిన సిరిగిరి ప్రసాద్ 26, మంచిర్యాల ప్రగతి నగర్ కు చెందిన మోతే రాజు 25, వారణాసి లక్ష్మణ్ 26, వస్తం భీమేష్ 28, మోటం నరేష్25, గోదావరిఖని ఎన్టిపిసి కాలానీకి చెందిన మోటం తిరుపతిలు ఉన్నారు. ఈ అరెస్ట్ కు సంబంధించిన వివరాలు సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత వెల్లడిస్తూ నిందితులు మద్యంకు అలవాటు పడి వ్యవసాయ బావులు కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలించి అమ్ముకుంటూ జల్సాలకు పాల్పడేవారు. నిందితులు గతంలో కరీంనగర్, రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్లు దొంగిలించిన కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చారు. మొత్తం 71 మోటార్ల దర్యాప్తులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కమలాపూర్, దామెర పోలీస్ స్టేషన్ల పరిధిలో 34 మోటార్లు, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కేశవపట్నం, సైదాపూర్, ఇల్లంతకుంట ప్రాంతాల్లో 36 మోటార్లు, భూపాలపల్లి జిల్లా రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ దొంగిలించారు. ఏసీపిలు పీ. సదయ్య, ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు. బుధవారం వంగపెల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితులు ఆటో ట్రాలీ కారులో వస్తుండగా పోలీసులు అడ్డుకుని పట్టుకున్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో పరకాల ప్రాంతంలోని ఒక ఇంటిలో దాచిపెట్టిన మరికొన్ని మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్లు ఎ. రాఘవేందర్, కె. రామకృష్ణ, కమలాపూర్ ఇన్స్పెక్టర్ నవీన్, ఐటి కోర్ టీమ్ మొహమ్మద్ సల్మాన్ పాషా, ఎస్సై శ్రీనివాస రాజు, హెడ్ కానిస్టేబుళ్లు నసీమ్ హమ్మెద్, కె. మహేశ్వర్, వి. జంపయ్య, కానిస్టేబుళ్లు విశ్వేశ్వర్, వంశీ, వినోద్, కమలాపూర్ ఎస్. ఐ దిలీప్ సిబ్బందిని సెంట్రల్ జోన్ డీసీపీ అభినందించారు.




# పీహెచ్‌సీలో ఘనంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' వైద్య శిబిరం

**-185 మంది రోగులకు వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ**

**-పాల్గొన్న ప్రత్యేక వైద్య నిపుణులు..**

**-శిబిరాన్ని సందర్శించి, పరీక్షించుకున్న ఏఎంసీ చైర్‌ఫర్సన్**

కాటారం, మార్చి 12, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వ 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల పాలన ఉత్సవాల్లో భాగంగా గురువారం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 185 మంది రోగులకు వివిధ విభాగాల నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక



ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నిపుణులైన వైద్యులు పాల్గొని రోగులకు సేవలందించారు. పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గోపీచంద్, ఎముకల వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్, దంత వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనాథ్, కంటి వైద్యురాలు డాక్టర్ హరిచందన, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మీనాక్షి , మరియు స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ సుబ్బలక్ష్మి రోగులకు క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహించారు. కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్‌పర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య ఈ శిబిరాన్ని సందర్శించారు. ప్రభుత్వం ప్రజల చెంతకు వైద్య సేవలను తీసుకురావాలనే లక్ష్యంతో ఇలాంటి శిబిరాలను నిర్వహిస్తోందని ఆమె కొనియాడారు. అనంతరం ఆమె స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మారుమూల ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం పట్ల వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక హర్షం వ్యక్తం చేశారు. ఈ శిబిరంలో సీహెచ్ఓ నిర్మల, హెల్త్ సూపర్వైజర్లు పద్మావతి, సరళ, నర్సింగ్ ఆఫీసర్ కృపావరం, ల్యాబ్ టెక్నీషియన్లు పుష్పలత, సాగర్, ఫార్మసీ ఆఫీసర్ రైసా సుల్తానా, ఎక్స్ రే టెక్నీషియన్ మెర్సీ రాణి, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్యలతో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య అవసరం

**-మహాదేవపూర్ సీడీపీఓ ఆర్.రాధిక రెడ్డి**

**-అంకుషాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో మెటీరియల్ పంపిణీ**

కాటారం, మార్చి 12, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ ప్రాజెక్టు పరిధిలోని కాటారం మండలం, కాటారం సెక్టార్ పరిధిలోని అంకుషాపూర్ గ్రామంలో గురువారం అంగన్‌వాడీ కేంద్రంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు ప్రీస్కూల్ (విద్యా) మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీఓ ఆర్.రాధిక రెడ్డి మాట్లాడుతూ..అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు కేవలం పౌష్టికాహారం అందించడమే కాకుండా, ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం సూపర్ వైజర్ శివరాణి మాట్లాడుతూ..ప్రథమ్ ఫౌండేషన్ అందిస్తున్న ఈ సామాగ్రి చిన్నారుల మేధో వికాసానికి ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. ప్రథమ్ ఫౌండేషన్ మాస్టర్ ట్రైనర్ జి. సమ్మయ్య మాట్లాడుతూ..ఈ మెటీరియల్ ఉపయోగించడం ద్వారా పిల్లల్లో నేర్చుకునే సామర్థ్యం మరియు సృజనాత్మకత మరింత పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కర్క ఉమాశంకర్, వార్డు సభ్యులు కొడాటి స్వప్న, కబీర్ ఖాన్, ఎండి అస్మా, అంగన్‌వాడీ టీచర్లు షాహెదా, శ్రీలత, హైమావతి, ఆయాలు రహీమత్ బి, సర్దార్ బీ, కిషోర్ బాలికలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లీం సోదరీమణులకు 'ఈద్ కా తోఫా' పంపిణీ

**-మహదేవపూర్‌లో ఘనంగా రంజాన్ కిట్ల అందజేత**

మహాదేవపూర్, మార్చి 12, ప్రభాతవార్త



పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పేద ముస్లిం కుటుంబాల కోసం ప్రవేశపెట్టిన 'ఈద్ కా తోఫా' పంపిణీ కార్యక్రమం మహదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. స్థానిక సర్పంచ్ హసీనాబాను-అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..పండుగ పూట ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం మహిళలు కూడా సంతోషంగా వేడుకలు జరుపుకోవాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కానుకలను అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సూచనల మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందనే సంకల్పంతో అర్హులైన పేద ముస్లిం మహిళలకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఈ తోఫా కిట్లను పంపిణీ చేసినట్లు ఆమె వివరించారు. ప్రభుత్వం అందించిన ఈ తోఫా పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు, ఉపసర్పంచ్ శ్రీజ, వివిధ వార్డుల సభ్యులు, మస్జిద్ సదర్లు, మైనార్టీ సామాజిక వర్గ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.

## పశువులకు టీకాలు వేయించకపోతే తీవ్ర ఆర్థిక నష్టం

**-కాటారం పశువైద్యాధికారి డాక్టర్ జి.రమేష్**

**-కొత్తపల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం**

**-మండలంలో ముమ్మరంగా సాగుతున్న పశువుల టీకాల పంపిణీ**

కాటారం, మార్చి 12, ప్రభాతవార్త

కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ జి. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని 50 గేదెలకు, 35 గోజాతి పశువులకు విజయ వంతంగా టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. రమేష్ రైతులకు మరియు పశుపోషకులకు గాలికుంటు వ్యాధి వల్ల కలిగే నష్టాలు, టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గాలికుంటు వ్యాధి పశువుల ఉత్పాదకతను దెబ్బతీస్తుందని, సమయానికి టీకా వేయించకపోతే రైతులు భారీ ఆర్థిక నష్టాలను చవిచూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

**-టీకా వేయించకపోతే కలిగే ప్రధాన నష్టాలు:**

పాల ఉత్పత్తి పడిపోవడం: వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి 50 నుంచి 80 శాతం వరకు తగ్గుతుంది, కొన్నిసార్లు పాలు పూర్తిగా నిలిచిపోతాయి.

**-మేత తినలేకపోవడం:** నోరు, నాలుక, పెదవులపై పుండ్లు రావడం వల్ల పశువులు మేత తినలేక నీరసించిపోతాయి. కుంటు పడటం: కాళ్ల గిట్టల మధ్య పుండ్లు ఏర్పడి నడవలేక పశువులు కుంటుతాయి.

**-దూడల మరణాలు:** ఈ వ్యాధి చిన్న దూడలకు అత్యంత ప్రమాదకరం. గుండె సంబంధిత సమస్యల వల్ల దూడలు అకస్మాత్తుగా మరణించే అవకాశం ఉంది.

**-వేగంగా వ్యాప్తి:** ఇది ఒక పశువు నుంచి మరో పశువుకు గొలుసుకట్టులా వేగంగా వ్యాపిస్తుంది.

**-ఆర్థిక భారం:** చికిత్స ఖర్చులు పెరగడం, పశువుల సామర్థ్యం తగ్గడం వల్ల రైతు ఆర్థికంగా చితికిపోతాడు. అందువల్ల ప్రతి పశుపోషకుడు బాధ్యతగా తమ పశువులకు టీకాలు వేయించాలని అధికారులు కోరారు. పశువైద్యాధికారి డాక్టర్ ధీరజ్, పశువైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, కిషన్, సుల్తానా బేగం మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు వేగవంతంపై ప్రత్యేక దృష్టి

**-వ్యాపారులకు వ్యర్థాల నిర్వహణపై అవగాహన**

**-స్వచ్ఛ గంగారం దిశగా అడుగులు**

**-అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ..**

**-పిల్లల హాజరు, పోషకాహార మెనూ పరిశీలించిన సర్పంచ్, కార్యదర్శి**

కాటారం, మార్చి 12, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామ పంచాయతీలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గురువారం పలు అభివృద్ధి మరియు తనిఖీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్యం, విద్య మరియు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలోని కిరాణా దుకాణాలు, హోటళ్లు మరియు ఇతర వ్యాపార సంస్థల వద్ద చెత్త ఎక్కువగా పేరుకుపోతుండటాన్ని గమనించిన సర్పంచ్ బండం శోభారాణి-రాంరెడ్డి మరియు కార్యదర్శి బీరెల్లి కర్ణాకర్ వ్యాపారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వ్యాపార ప్రాంతాల్లో చెత్తను రోడ్లపై వేయకుండా, తడి మరియు పొడి చెత్తను వేరువేరుగా డబ్బాల్లో సేకరించాలని సూచించారు. పదేపదే నిబంధనలు అతిక్రమించి, గ్రామాన్ని అపరిశుభ్రం చేసే వ్యాపారులపై పంచాయతీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణానికి హాని కలగకుండా సహకరించాలని కోరారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచ్, కార్యదర్శి సందర్శించారు. క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. హాజరు పరిశీలన: పిల్లల హాజరు పట్టికను మరియు టీచర్ల అటెండెన్స్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. చిన్నారుల గైర్హాజరీకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందుతుందో లేదో



తెలుసుకోవడానికి మెనూను పరిశీలించారు. భోజనం నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, పిల్లలకు రుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. కేంద్రంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని అంగన్వాడీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ వారిచే కంప్యూటర్ల బహుకరణ



**కొడకండ్ల, మార్చి 12 ప్రభాతవార్త :**

కొడకండ్ల మండలకేంద్రంలోని టీజీఆర్ఎస్ గురుకుల పాఠశాలకు హైదరాబాద్‌లోని ఇన్ఫోసిస్ ప్రతినిధులు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా రెండు కంప్యూటర్లను గురువారం అందజేశారు. ఇన్ఫోసిస్ ప్రతినిధులు రాపాక స్వాతి నాగరాజు, కేపీ రావు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో డిజిటిలీకరణ, ఆన్లైన్ క్లాసులకు ఈ కంప్యూటర్లను సద్వినియోగం పరుచుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా గతంలో గచ్చిబౌలిలోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌ను విద్యార్థుల సందర్శనకు సహకారం అందించినందుకు వారికి ప్రిన్సిపల్ తమ్మి దిలీప్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యం - సర్పంచ్ స్వరూప రాజేందర్‌నాయక్



**రఘునాథపల్లి, మార్చి 12 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలం కుసుంబాయితండా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ నుండి పాఠశాల వరకు ఉన్న మురుగు కాలువను శుభ్రపరిచే పనులు చేపట్టి చెత్తను పూర్తిగా తొలగించారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడేందుకు వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా ఉండేందుకు ఈచర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. అదేవిధంగా రామన్నగూడెం కాలనీలో దోమల నివారణకోసం ప్రతీఇంటి పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 12 ప్రభాతవార్త :**



స్టేషన్‌ఘన్పూర్‌లోని ప్రభుత్వ గిరిజన బాలికల పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సురేందర్ రెడ్డి మాట్లాడుతూ వీడ్కోలు అంటే కేవలం పదవ తరగతి నుండి వీడ్కోలు తీసుకోవడం కాదని, పాఠశాల జీవితానికి వీడ్కోలు చెప్పడమే కాకుండా బాల్యానికి కూడా వీడ్కోలు పలుకుతున్నారని, జీవితాంతం మీకుతోడుగా నిలిచేది చదువు మాత్రమేనని, చదువుతప్ప మనల్ని ప్రపంచంముందు గర్వంగా నిలబెట్టలేదని... అందుకే చదువును ఎవరు నిర్లక్ష్యం చేయకుండా అత్యున్నత శిఖరాలకు చేరాలని కోరారు. జీవితంలో వీడ్కోలు అనేది ప్రతి స్టేజ్లో ఉంటుందని, వీడ్కోలు లేకుంటే అభివృద్ధి లేదని అభివృద్ధి కావాలంటే ప్రతిప్లేస్‌లో వీడ్కోలు తీసుకోవాల్సిందేనని వారు విద్యార్థులకు సూచించారు. భావోద్వేగాల మధ్య విద్యార్థులు తమ అభిప్రాయాలను అనుభూతులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్‌సెక్రటరీ పార్వతి బాయ్, జ్యోతి, వాసు, దశరథ్, సుమలత, చంద్రం, పద్మ, శ్రీమతి, మాన్య, మల్లు, వీరన్న, సుజాత, కల్పన, సునీత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి



**నర్సంపేట, మార్చి 12, ప్రభాతవార్త**

బడ్జెట్ సమావేశాల్లో విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో బీసీ సంఘం నాయకులు, విద్యార్థినులతో కలిసి కాలేజీ విద్యార్థుల కన్నీటి చదువులపై హలో విద్యార్థి..ఛలో హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజుల రీయింబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫీజు పోరు దీక్ష గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ స్కాలర్ షిప్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద విద్యార్థి ఫీజు పోరు దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచిన నేటి వరకు విద్యార్థుల ఫీజుల బకాయిలను విడుదల చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈనెల 15న ఇందిరాపార్క్ వద్ద జరిగే విద్యార్థుల ఫీజు పోరు దీక్షలో వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శులు కురిమిల్ల రమేష్, బోనగాని రవీందర్ నర్సంపేట పట్టణ కార్యదర్శులు శీరంశెట్టి రాజేందర్ పెరక, గాండ్ల శ్రీనివాస్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుంటుక రాజ్ కుమార్, బోల్ల రవీందర్, కొప్పుల శేషు, బిక్షపతి, శేఖర్ లతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

## కష్టపడి ఇష్టంతో చదువుతే ఉత్తమ ఫలితాలు



**దుగ్గొండి, మార్చి 12, ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదువుతే ఉత్తమ ఫలితాలు వస్తాయని బెస్ట్ రన్నర్స్ ఆర్గనేషన్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, వీరేశలింగం అన్నారు. మండలంలోని తిమ్మంపేట హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు గురువారం మూకాంబిక ఫౌండేషన్ బెస్ట్ రన్నర్స్ వారి సౌజన్యంతో విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు, సైకిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూకాంబిక ఫౌండేషన్ వ్యవస్థాపకులు దొడ్డ రమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుతే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. గ్రామీణప్రాంత విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంమోహన్ రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పరీక్ష అంటే బయపడకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలన్నారు. విద్యార్థులు అనుకున్న గమ్యం నేరవేరాలంటే నిరంతరం పాటుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో నాణ్యమైన విద్యను అందేవిధంగా చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు కంప్యూటర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈంజపెల్లి భద్రయ్య, కనుకయ్య, ప్రకాష్, రాజు, కల్పన, శ్రీవాణి, శోభరాణి పాల్గొన్నారు.

## దుగ్గొండి హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం

**దుగ్గొండి, మార్చి 12, ప్రభాతవార్త**

మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌ల్లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి తరగతి గదిలోకి వెళ్లి పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామాస్వామి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు. తోటి విద్యార్థులు తరగతి గదిలోకి వెళ్లి బయపడకుండా చెప్పడం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, పిడి ఐలయ్య, కిరణ్‌కుమార్, జామ్మీలాల్, ఎస్కె అహ్మద్, శ్రీనివాస్, సుశీల, కరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇంచార్జి ఎంఈవోకు ఘన సన్మానం



**చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త**

చెన్నారావుపేట నూతన ఇంచార్జి ఎంఈవో పాపమ్మను సిద్దార్థ గురుకుల విద్యాలయం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఇటీవలే నూతన ఎంఈవోగా నియామకమైన క్రమంలో గురుకులం కరస్పాండెంట్ కంది గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంఆర్‌సి కార్యాలయం చేరుకొని పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో విద్యారంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మేడి రమేష్‌గౌడ్, బొనగాల రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## మొక్కజొన్న పంటకు మద్దతు ధర ప్రకటించాలి

**చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త**



యాసంగిలో సాగైన మొక్కజొన్న పంటకు ప్రభుత్వం రూ.2500 మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మండలానికి మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మాత్రమే పంటలను కొనుగోలు చేయాలన్నారు. ప్రస్తుతం గుర్తింపు లేని అడ్తి వ్యాపారులతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పంట ధాన్యానికి కనీస మద్దతు ధర అందివ్వాలన్నారు. అలాగే ప్రభుత్వం రైతు బందు నిధులు తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మొర్రి శ్రీను, అశోక్, రాజిరెడ్డి, గోరెమియా, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**నెక్కొండ, మార్చి 12, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం చెరువు ముందరి తండా గ్రామ పంచాయతీ గాంగ్య తండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంగోతు లాల్ సింగ్ కుమార్తె పూజా -సాగర్‌ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మాజీ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల డిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, అప్పలరావుపేట మాజీ సర్పంచ్ వడ్డే సురేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు, చెరువు ముందరి తండా మాజీ సర్పంచ్ బాలు, చిన్నకొర్పోల్ మాజీ సర్పంచ్ కర్ర వెంకట్ రెడ్డి, చిన్నకొర్పోల్ ఉప సర్పంచ్ తొగరు వేంకన్న, సూరిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ధరవత్ శివరాం, మాజీ ఉప సర్పంచ్ దొమ్మటి పురుషోత్తం, సూరిపల్లి యూత్ అధ్యక్షులు కట్కూరి ఉమేష్, గై సంపత్, చింతల అశోక్, యాసరపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే ప్రజాప్రతినిధుల ధ్యేయం

**మంత్రి సీతక్క**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యక్రమం నిర్వహణ**

**గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని మంత్రి సూచన**

**సర్పంచులు, కౌన్సిలర్లకు 12 శాఖలపై శిక్షణ**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు గ్రామ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) సూచించారు. గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆమె అన్నారు. గురువారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయిలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యక్రమం'లో భాగంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. మహిళా-శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య, విద్య, సంక్షేమ, పర్యావరణ, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాలు, పురపాలక, పంచాయతీరాజ్,



పోలీస్, రవాణా, గృహనిర్మాణ, విద్యుత్, యువజన-క్రీడా శాఖలపై అవగాహన కల్పించారు. ఉదయం జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు.

**గ్రామాల అభివృద్ధే దేశ అభివృద్ధి**

సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాన్ని సొంత ఇంటిలా భావించి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు స్వార్థం కోసం కాకుండా ప్రజాసేవకే ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం రూ.600 కోట్ల నిధులు కేటాయించిందని, మరో రూ.1200 కోట్ల నిధులు రావాల్సి ఉన్నాయని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులు లేకపోయినా గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1003 కోట్ల నిధులు విడుదల చేసిందని చెప్పారు. ఇప్పటికే కొంత మేరకు బిల్లులు చెల్లించగా ఇంకా రూ.50 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.

**ఉత్తమ గ్రామపంచాయతీలకు ప్రోత్సాహం.**

ఉత్తమ గ్రామపంచాయతీలను గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం తొమ్మిది ప్రమాణాలను నిర్ణయించిందని మంత్రి తెలిపారు. ఆ ప్రమాణాలను అనుసరించి పనిచేస్తే ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికైన గ్రామానికి రూ.1 కోటి నిధులు లభిస్తాయని చెప్పారు. మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి సీతక్క తెలిపారు.

**సర్పంచుల పాత్ర కీలకం: కలెక్టర్.**

గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామాల్లో అమలు చేయాలని తెలిపారు. ములుగు జిల్లాలో వైద్య సేవలు మెరుగుపడుతున్నాయని, జిల్లాకు మెడికల్ కళాశాలతో పాటు నర్సింగ్ కళాశాల కూడా ఏర్పాటైందని చెప్పారు. ప్రస్తుతం ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా వివిధ వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. దివ్యాంగుల పెన్షన్ కోసం యూడీఐడీ కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని, మీసేవ కేంద్రాల ద్వారా స్లాట్ బుక్ చేసుకుని సదరం క్యాంపులకు హాజరవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.




## పది పరీక్షలకు వేళాయే

**ఈనెల 14 నుంచి ప్రారంభం**

**విద్యార్థుల్లో ఉత్కంఠత**

**పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి**

**మండల విద్యాశాఖ అధికారి జి.వి.వి సత్యనారాయణ.**

వెంకటాపురం, ప్రభాతవార్త:



విద్యార్థుల విద్యా భవిష్యత్తుకు కీలకమైన పదవ తరగతి వార్షిక పరీక్షలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. మరో ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉండటంతో విద్యార్థులు చివరి దశ సన్నాహాల్లో నిమగ్నమయ్యారు. ఈనెల 14వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి వార్షిక పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మండల విద్యాశాఖ అధికారి జి.వి.వి. సత్యనారాయణ తెలిపారు. వెంకటాపురం మండలంలో మొత్తం 326 మంది విద్యార్థులు ఈసారి పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో వెంకటాపురం పరీక్షా కేంద్రంలో 146 మంది, చిరుతపల్లి-1 పరీక్షా కేంద్రంలో 180 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన వెల్లడించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అంతరాయాలు లేకుండా జరిగేలా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు మండల విద్యాశాఖ అధికారి జి.వి.వి. సత్యనారాయణ తెలిపారు.

**పరీక్ష కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు.**

పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్షా కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో త్రాగునీరు, గాలి-వెలుతురు ఉండే విధంగా తరగతి గదులు సిద్ధం చేయడంతో పాటు అవసరమైన పరీక్షా సామాగ్రిని అందుబాటులో ఉంచినట్లు మండల విద్యాశాఖ అధికారి జి.వి.వి. సత్యనారాయణ తెలిపారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స సదుపాయాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**విద్యార్థులకు సూచనలు.**

విద్యార్థులు పరీక్షల సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, హాల్‌టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు సూచించారు. అనవసర ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని, సమయపాలన పాటించాలని మండల విద్యాశాఖ అధికారి జి.వి.వి. సత్యనారాయణ సూచించారు.

## రామప్ప శిల్పకళా బాగుంది

**మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు**

**ఆశన్న నా చిన్నతనంలో రామప్పకు వచ్చేవాడిని**

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



మా గ్రామం నర్సింగాపూర్ పక్కనే ఉన్న పాలంపేటలోని రామప్ప దేవాలయాన్ని బాల్య స్నేహితులతో కలిసి వచ్చేవాడినని మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు ఆశన్న అలియాస్ తక్కెళ్ళపల్లి వాసుదేవరావు అన్నారు. గురువారం తనతోపాటు లొంగిపోయిన మాజీ మావోయిస్టులు సహచర సభ్యులతో కలిసి పాలంపేటలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ శైవక్షేత్రం రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం పూజారి ఉమాశంకర్ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదములు అందించారు. గైడ్ విజయ్ కుమార్ ద్వారా శిల్పకళా ప్రాముఖ్యతను తెలుసుకొని మాట్లాడుతూ రామప్ప దేవాలయం శిల్పకళలకు పెట్టింది పేరు అని ఇక్కడి శిల్పకళ వైభవం ఎంతో ప్రాచుర్యం పొందిందని అన్నారు. తను ఏడవ తరగతిలో ఉన్నప్పుడు మిత్రులతో కలిసి జాతర సందర్భంగా వివిధ సందర్భాల్లో రామప్పకు వచ్చేవాడినని గత స్మృతులను నెమరు వేసుకున్నారు. రామప్పకు యునెస్కో గుర్తింపు రావడం సంతోషంగా ఉన్నప్పటికీ దేవాలయం ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉందని అన్నారు. బుధవారం సాయంత్రం స్వగ్రామం నర్సింగాపూర్ వచ్చి కుటుంబ సభ్యులు గ్రామస్తులు స్నేహితులతో మాట్లాడిన తర్వాత రాత్రి రామప్ప గెస్ట్ హౌస్ లో బస చేసి ఇక్కడే ఉన్నారు. గురువారం ఉదయం దేవాలయం తో పాటు రామప్ప చెరువు సందర్శించారు. ఆయన వెంట లొంగిపోయిన మావోయిస్టులు భాస్కర్, శ్యామన్న, వెంకటేష్, వాసు, సంతోష్, వికాస్, పద్మ, చంప, ప్రణీత, లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాలంపేట గ్రామస్తులు వీరమల్ల శ్రీనివాసరావు వకులాభరణం శ్రీనివాస్, జనగాం నాగరాజు, జూపాక రమేష్, అంజి, టూరిస్ట్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటేలో రాణించిన విద్యార్థికి సన్మానం

..ప్రభాతవార్త ఏటూరునాగారం, మార్చి 12:




ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ఏటూరునాగారం మండల కేంద్రంలోని యాదవ నగర్‌కు చెందిన వసంత విశాల్ సాయి యాదవ్ అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా విశాల్ సాయిని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్)లో ఉపాధ్యాయులు శాలువా తో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, పీఈటీ పద్మ శ్రీ మాట్లాడుతూ విశాల్ సాయి కరాటేలో ప్రతిభ చూపి జాతీయ, రాష్ట్ర స్థాయిలో రాణించడం గర్వకారణమని కొనియాడారు. ఇతర విద్యార్థులు కూడా విశాల్‌ను స్ఫూర్తిగా తీసుకొని చదువుతో పాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమన్, రాజన్న, నాగరాజు, రమాదేవి, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్ తనిఖీ చేసిన తహశీల్దార్

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త

:: మండలంలోని రామాంజాపూర్ పరిధిలోగల చెంచు కాలనీ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలికల హాస్టల్ ను తహశీల్దార్ గిరిబాబు గురువారం తనిఖీ చేశారు. రికార్డులను, రిజిస్టర్లను, వంటలను పరిశీలించారు. వివిధ సమస్యలపై హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యలపై చర్చించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని వార్డెన్ ను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వారి వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్, హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## పర్యాటక శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప చెరువు బోటింగ్ పాయింట్ వద్ద పర్యాటక శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, సి ఆర్ ఎం యైఆర్కే రాజు ఆధ్వర్యంలో పర్యాటక శాఖ సిబ్బంది, బోట్ డ్రైవర్లు, స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది, అందరూ కలిసి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బోటింగ్స్ స్థలంలో పర్యటకశాఖ గెస్ట్ హౌస్ ల వద్ద పిచ్చి చెట్లను తొలగించి చెత్తను పారబోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజపాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా పర్యాటక ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలని, పర్యాటక ప్రాంతాలు అందంగా పరిశుభ్రంగా ఉన్నప్పుడే పర్యాటకులను ఆకర్షిస్తాయని అన్నారు. పర్యాటక ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ టిడిసి ఏఈ విజయ్ కుమార్, టూరిజం గైడ్స్ గోరంటాల విజయ్ కుమార్, తాడబోయిన వెంకటేష్, టూరిస్ట్ పోలీసులు అరుణ్, ధశరథం బోటింగ్ ఇన్చార్జి సాంబయ్య, డ్రైవర్లు గోపాల్, స్వామి, సదానందం, కారోబార్ రవి, గ్రామపంచాయతీ సిబ్బంది, హరిత హోటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ చైర్స్ పంపిణీ

**పాలడుగు వెంకటకృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు**

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ల్ పదోతరగతి విద్యార్థులకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య ద్వారా గురువారం స్టడీ చైర్స్ పంపిణీ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల చదువు కోసం ఒక ఇంత సాయం చేయాలన్న దృక్పథంతో సూర్య స్పందించి స్టడీ చైర్స్ అందించడం జరిగిందని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముందు ముందు సూర్య ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెంకటకృష్ణ పేర్కొన్నారు. మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, గొంది కిరణ్, జక్కు రణదీప్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రవణ్, సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సేవలు అభినందనీయం

**పైడాకుల అశోక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

గోవిందరావుపేట ప్రభాతవార్త.



గాంధీనగర్ గ్రామానికి ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కోసం కృషిచేసిన యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సేవలు అభినందనీయమని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. గురువారం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ హాజరై వాటర్ ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భముగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ, గత ముప్పై సంవత్సరాలకు పైగా ఉన్న మంచినీటి సమస్య కష్టాలు తొలగిపోయినట్టే అని, అలాగే మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గాంధీ నగర్ గ్రామంలో నూతన మంచినీటి ప్లాంటు ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయం అని అన్నారు. అలాగే మూతపడిన పాఠశాల పునర్నిర్మాణంలో భాగంగా పెయింటింగ్, బెంచీలు, కుర్చీలు అందించడం, అలాగే సర్పంచ్ బానోత్ నిర్మలా వెంకన్న మంచి ఆంగ్ల పరిజ్ఞానం ఉన్న ఉపాధ్యాయురాలిని నిర్మించి పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మజీ సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, బూర సురేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

మంగపేట మార్చి12, ప్రభాతవార్త.

మంగపేట మండలంలోని పదవ తరగతి పరీక్షలు ఈ నెల మార్చి14 నుంచి ఎస్ఎస్సి పబ్లిక్ ఎగ్జామినేషన్ 202526 సంవత్సరానికి జడ్పిహెచ్ఎస్ రాజుపేట సెంటర్ నందు 97 మంది విద్యార్థులు జడ్పీహెచ్ఎస్ మండపేటకు 133 మంది అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ కమలాపురం సెంటర్ కు 150 మంది విద్యార్థులు మొత్తంగా 380 మంది విద్యార్థులు మన మంగపేట మండలంలోని అన్ని పాఠశాలలో కలుపుకొని పబ్లిక్ ఎగ్జామ్ రాయబోతున్నారు వారందరికీ మండల విద్యాశాఖ పక్షాన ఆల్ ద బెస్ట్ తెలియజేస్తూ ఈ ఎగ్జామ్స్ సెంటర్లో ప్రతి రూమ్లో వెల్తురు గాలి త్రాగునీరు విద్యార్థులకు మూత్రశాలలు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరిగినది ఎగ్జామ్ హాల్ లో విద్యార్థులకు అందుబాటులో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు ఎగ్జామ్స్ సెంటర్ జరుగు పరిసర ప్రాంతంలో 144 సెక్షన్ కూడా ఉంటుందని ఎగ్జామ్స్ సెంటర్ కు విద్యార్థులు 8:30 వరకు హాజరుకావాలని ఒక ప్రకటనలో మండల విద్యాశాఖ అధికారిని పొడెం మేనక తెలియజేశారు

## జిల్లాలో వంట గ్యాస్ కొరత లేదు..

**-గ్యాస్ సరఫరాపై అపోహలు నమ్మవద్దు...**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-సకాలంలో సిలిండర్ల సరఫరా జరగాలి...**

**-అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లాలో ఎలాంటి వంట గ్యాస్ కొరత లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లాలో గ్యాస్ సరఫరా పరిస్థితులపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పోలీస్, పౌర సరఫరాల శాఖ, పౌర సరఫరాల సంస్థ అధికారులు మరియు ఎల్పీజీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరా సాధారణంగా మరియు నిరంతరాయంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల గ్యాస్ ఏజెన్సీలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు మరియు మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ వినియోగదారులకు సమయానికి గ్యాస్ సిలిండర్లు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కడైనా గ్యాస్ సరఫరాలో అంతరాయం కలిగే పరిస్థితులు లేదా అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించిన పక్షంలో, సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేసి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వినియోగదారుల హక్కులను పరిరక్షి ంచడం మరియు పారదర్శకంగా సేవలు అందించడం ప్రతి గ్యాస్ ఏజెన్సీ యొక్క బాధ్యతని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు గ్యాస్ కొరతపై వస్తున్న అపోహలను నమ్మకూడదని, జిల్లాలో గ్యాస్ నిల్వలు మరియు సరఫరా పూర్తిగా సమృద్ధిగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఏదైనా సమస్యలు, ఆలస్యం లేదా ఇబ్బందులు ఎదురైన సందర్భంలో సంబంధిత అధికారులకు లేదా గ్యాస్ ఏజెన్సీలకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరచవచ్చని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఏఎస్పీ నరేష్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డీఎం రాములు, ఎల్పీజీ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమలు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్-2023) సెక్షన్ 163 అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని 21 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడడం నిషేధం. పరీక్షలు ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు. ఈ ఆంక్షలు 14 మార్చి 2026 నుండి 16 ఏప్రిల్ 2026 వరకు, పరీక్షలు జరిగే ప్రతి రోజూ ఉదయం 07:00 గంటల నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు అమల్లో ఉంటాయి. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు పరీక్షల సమయంలో తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థులు ఎలక్ట్రానిక్ వాచీలు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురావద్దని సూచించారు. అలాగే పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న ఇన్విజిలేటర్లు మరియు పోలీస్ సిబ్బంది పరీక్షల సమయంలో మొబైల్ ఫోన్ల వినియోగం చేయరాదని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయేందుకు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

ఏటూరునాగారం వార్త

## కొనసాగుతున్న వైద్య శిబిరాలు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



మండల కేంద్రం అయిన వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గుత్తి కోయాల గిరిజన గూడాలు తొర్రి చింతలపాడు, రోలుబంద, లక్ష్మీ ్మదేవిపేట ఉపకేంద్ర పరిధిలోని ఊట్ల గిరిజన గూడానికి వెంకటాపూర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్యాధికారి డాక్టర్ సి.హెచ్. శ్రీకాంత్ ఆదేశాల మేరకు సిబ్బంది ట్రాక్టర్ మరియు నడక మార్గము ద్వారా చేరుకొని వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. తొర్రిచింతలపాడు యందు (41) మందికి రోలు బంద యందు (66) మందికి మరియు ఊట్ల గ్రామమందు (121) మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏడుగురు బాలింత తల్లులను వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి , పిల్లలకు ఆరు మాసాల వరకు తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని , బాలింత తల్లులందరికీ అందుబాటులో ఉన్న పౌష్టికాహారం గురించి తెలియజేసి తీసుకోవలసిందిగా సూచించారు. పిల్లలకు ఇవ్వవలసిన టీకాల గురించి వివరించి వారిని సకాలంలో ఉప కేంద్రానికి తీసుకొని వచ్చి టీకాలు ఇప్పించవలసిందిగా కోరారు. ఇంతకు పూర్వమే నమోదు చేసుకున్నటువంటి తొమ్మిది మంది గర్భవతులను పరీక్షి ంచి వారి ప్రసవ తేదీలకు అనుకూలంగా ఆసుపత్రులకు తీసుకొచ్చే విధంగా ఆరోగ్య విద్యను అందించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలందరికీ రాబోయే వేసవికాలంలో వడదెబ్బ తలగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. ముఖ్యంగా పనికి వెళ్లే వారు తేలికైన నూలు దుస్తులను ధరించి పని చేయవలసిందిగా, తలకు ఎండ వేడి తగలకుండా వస్త్రాన్ని చుట్టుకోవాల్సిందిగా కోరుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్న వేళలో పిల్లలను ఇంటి వద్దనే ఉండే విధంగా తల్లులు జాగ్రత్త వహించాలని, తరచూ నీటిని తీసుకోవలసిందిగా సూచిస్తూ వారికి అందుబాటులో ఓ. ఆర్ .ఎస్ .డిపోలను ఏర్పాటు చేశారు. అందరికీ మలేరియా ఆర్ డి టి పరీక్షలు సైతం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వెంకటాపూర్ ఉపకేంద్ర ఆరోగ్య కార్యకర్తలు అనురాధ, స్వప్న లక్ష్మీ ్మదేవి పేట ఉపకేంద్ర నవీన్ ఆరోగ్య కార్యకర్తలు స్వర్ణలత, వజ్ర, మోతీలాల్ మరియు ఇరు ఉప కేంద్రాల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయం ను దర్శించుకున్న నీతీ అయోగ్ అధికారులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::

మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన సుప్రసిద్ధ శైవ క్షేత్రం రామప్ప దేవాలయంను నీతీ అయోగ్ గ్రేడ్ 1 అధికారి క్రిష్ణన్ గోపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఉమాశంకర్ ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ శాలువాతో వారిని సత్కరించారు. ఆలయ చరిత్ర, శిల్పకళ విశిష్టత గురించి టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు. వారి వెంట నీతీ అయోగ్ ములుగు జిల్లా కో ఆర్డినేటర్ రవిష్, దేవాదాయ శాఖ సిబ్బంది అవినాష్, సంతోష్, టూరిస్ట్ పోలీస్ అరుణ్, తదితరులు ఉన్నారు. అనంతరం రామప్ప చెరువు ను సందర్శించారు.



# బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా.వన్నాల వెంకటరమణ

## నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు

**హన్మకొండ బ్యూరో.మార్చి 12(ప్రభాత వార్త.)**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా.వన్నాల వెంకటరమణ నియామకం అయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం ఈనెల 12 నుండి అమలులోకి వస్తుందని ప్రకటించారు. గతంలో డా.వన్నాల వెంకటరమణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. కాగా, తన సేవలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తనకు బాధ్యతను అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వి.రామచందర్ రావు గారికి, రాష్ట్ర నాయకులకు, జాతీయ బీజేపీ నాయకత్వానికి వెంకటరమణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డా.వన్నాల వెంకట రమణ బాల్యం నుండి స్వయంసేవక్, శ్రీ గురుకుల విద్యాలయం, మహేశ్వరం, నర్సంపేటలో 5వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యనభ్యసించినారు. తన 910 వ తరగతి లో ముఖ్య శిష్యక్ గా, హై స్కూల్ రోజుల్లో వర్గల్లో ఆర్ఎస్ఎస్ శిబిరాలకు హాజరయ్యేవారు. వెంకటరమణ తండ్రి మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు గారు, బీజేపీ మాజీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గా ఉన్నారు. జన సంఘ్ తదనంతరం.. బీజేపీలో ఉండి ఒక పర్యాయం వర్ధన్నపేట ఎమ్మెల్యేగా సేవలం దించినారు. రాష్ట్రంలో, వరంగల్ జిల్లాలోని ప్రజలతో మమేకమై బీజేపీ ప్రతీ కార్యకర్తతో, నాయకులతో కలిసి పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని వెంకటరమణ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావును కలసి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ వన్నాల వెంకటరమణ. పార్టీ అధికార ప్రతినిధిగా నియమించినందులకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు గారిని కలసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు.






# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలి

**హనుమకొండబ్యూరో: మార్చి 12(ప్రభాత వార్త)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య చరణ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమం పై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ రవి, ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం వందేమాతరం, జయ జయహే తెలంగాణ గీతాలను ఆలపించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సర్పంచ్, కౌన్సిలర్లతో పాటు జి డబ్ల్యూ ఎం సి కార్పొరేటర్లకు 99 రోజుల కార్యాచరణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమంలో పది అంశాలతో 99 రోజుల కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ఇది మొదటి శిక్షణ కార్యక్రమం అని పేర్కొన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో ప్రజా ప్రతినిధులు ముందుకు నడపాలన్నారు. గ్రామపంచాయతీలను ఆదర్శంగా సర్పంచులు తీర్చిదిద్దాలని ఆకాంక్షి ంచారు. అదేవిధంగా మహిళా సర్పంచులు



మిగతా మహిళలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు . గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రకృతి వనాలు బాగుండాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు బాగుండాలన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి సర్పంచులు విజన్ ఇవ్వాలన్నారు.. గ్రామ పంచాయతీలకు రెవెన్యూ పెంచుకోవడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ నిధుల పైనే ఆధారపడకుండా గ్రామపంచాయతీలు సొంత ఆదాయ వనరులను పెంచుకునే విధంగా సర్పంచులు కృషి చేయాలన్నారు. గ్రామపంచాయతీలకు ముఖ్య ఆదాయ వనరు భవన నిర్మాణ అనుమతులు, ఇంటి పన్నులేనని, వాటిని గ్రామపంచాయతీ వసూలు చేసే విధంగా కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఎండి అజిజ్ ఖాన్, పరకాల మున్సిపల్ ఛైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, జడ్పీ సీఈవో శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని ఆయా గ్రామాల సర్పంచులు, పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు, జిడబ్ల్యుఎంసి కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పారం అభివృద్ధిపై విజనరీ తో రండి

**ధర్మసాగర్ మార్చి12( ప్రభాతవార్త )**



:ముప్పారం గ్రామ సమగ్ర సమాచారంతో కూడిన ముప్పారం సమాచార దర్శని పుస్తకమును గురువారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కి గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక అందజేశారు. సర్పంచుల అవగాహన కార్యక్రమంలో భాగంగా సదస్సు కు హాజరైన గ్రామ సర్పంచ్ రేణుకను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పిలిచి మాట్లాడారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, విలేజ్ క్యాబినెట్ పనితీరుపై వాకబు చేశారు. సర్పంచిగా బాధ్యతలు స్వీకరించి 3 నెలలు కాకముందే గ్రామ విజనరిపై, ఎంపీ కడియం కావ్య ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రోత్సాహమును జిల్లా అధికారులకు సర్పంచ్ రేణుక వివరించారు. అడిషనల్ కలెక్టర్ రవి, డి ఆర్ డి ఏ పిడి శ్రీనివాస్ తో పాటు పలువురు ఉన్నతాధికారులకు ముప్పారం డైరీ ని అందజేశారు.

# ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయం

**శాయంపేట, మార్చి 12 (ప్రభాతవార్త):**



గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం శాయంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ వైద్యులు, ఆర్బీఎస్కే వైద్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రజలు ఆరోగ్యంపై నిరక్ష్యం చేయకుండా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. .ఈ మెగా హెల్త్ క్యాంపులో మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయికృష్ణ ఆరుగురు స్పెషలిస్ట్ లు స్త్రీ వైద్య నిపుణులు డా,, అక్షర, పిల్లల వైద్య నిపుణులు,డా,, పూజా, కంటి వైద్య నిపుణులు డా,,ఆఫీన్,ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ సంతోష్,దంత వైద్య నిపుణులు డా,,అనిల్,జనరల్ మెడిసిన్ డా,,మనితేజ తోపాటు వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానవత్వం పరిణమించిన వేళ

## ..జనగాం డిపో ఉద్యోగస్తులకు జేజేలు

**మార్చి 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: మానవత్వం పరిమళించిన వేళ... జనగాం డిపో ఉద్యోగస్తులకు జేజేలు పలుకుతున్న ఆర్టీసీ కార్మిక వర్గం. గత కొన్ని రోజుల క్రితం బొమ్మ రాజ్ కుమార్ అనే నర్సంపేట డిపో కండక్టర్ బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడంతో చలించిన నర్సంపేట డిపోకి చెందిన ఉద్యోగి డాక్టర్ గొలనకొండ వేణు సోషల్ మీడియా ద్వారా, ఆర్టీసీ కండక్టర్ ఐక్యవేదిక, పలు రాష్ట్రానికి సంబంధించిన ఆర్టీసీ గ్రూపుల ద్వారా బొమ్మ రాజ్ కుమార్ యొక్క కుటుంబ దీన పరిస్థితిని తెలియజేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు ఆ కుటుంబానికి అండగా నిలిచి సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వస్తున్నారు. మొన్న మహబూబ్ నగర్ డిపోలో కండక్టర్ చిట్టక్క, నాగేందర్ రాజ్ కుమార్ కుటుంబ పరిస్థితికి చలించి డిపో కార్మికుల ద్వారా 26,200 రూపాయలు వసూలు చేసి మహబూబ్ నగర్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ లక్ష్మీ ధర్మ, డీఎం అశోక్ కుమార్ ఆధ్వర్యంలో బొమ్మ రాజ్ కుమార్ కుటుంబానికి వేణుకు ఆన్లైన్ ద్వారా పంపించారు. నేడు జనగాం డిపోలో కార్మిక నాయకుడు కొయ్యడ శోభన్ బాబు ఆధ్వర్యంలో... నర్సంపేట డిపో కండక్టర్ బొమ్మ రాజ్ కుమార్ కుటుంబానికి రూ. 26 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడంతో యావత్ కార్మిక వర్గం మరియు నర్సంపేట డిపో కార్మిక వర్గం జనగామ డిపో కార్మిక వర్గానికి జేజేలు పలుకుతూ మానవత్వాన్ని చాటుకున్న వారికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. నర్సంపేట డిపో కండక్టర్ డాక్టర్ గొలనకొండ వేణు ఒక్క పిలుపుతో రాష్ట్ర నలుమూలల నుండి ఆర్టీసీ ఉద్యోగులు అనూహ్యంగా స్పందించారు. ఇప్పటి వరకు సుమారుగా చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా మొట్ట మొదటి సారిగా 1000 మంది మానవతామూర్తులు స్పందించారు. ఈ క్రమంలో జనగాం డిపో కండక్టర్, కార్మిక నాయకుడు శోభన్ బాబు ఆధ్వర్యంలో జనగాం డిపో ఉద్యోగస్తులంతా కలిసి అధిక మొత్తంలో 26,000 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసి తమ గొప్ప మనసును, సేవా గుణాన్ని చాటారు. గత కొన్ని రోజుల నుండి అదే డిపోకు చెందిన కండక్టర్, కార్మిక నాయకుడు శోభన్ ఎంతో శ్రమ కోర్చి రాజ్ కుమార్ కుటుంబ పరిస్థితిని వివరించడం వలన తోటి ఉద్యోగులు సుమారు వంద మంది తలో చేయి వేసి 26 వేల రూపాయలను కూడా బెట్టి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. రాజ్ కుమార్ కుటుంబానికి కొండంత ధైర్యాన్ని కలిగించిన శోభన్ బాబుకు మరియు జనగాం డిపో ఉద్యోగస్తులకు పేరు పేరునా నర్సంపేట డిపో కార్మికుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్లు నర్సంపేట డిపో ఉద్యోగి డాక్టర్ గొలనకొండ వేణు గురువారం సోషల్ మీడియా వేదికగా తెలిపారు.

# రాష్ట్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్రబెల్లి స్వర్ణ

**మార్చి 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ నియామకం అనంతరం వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని మరియు వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెతోపాటు ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమితులైన సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ గుండేటి నరేందర్, సీనియర్ నాయకులు నల్గొండ రమేష్, తోట హరీష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాలి

**శాయంపేట, మార్చి 12 (ప్రభాతవార్త)**

:రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాందారిపేట మహిళ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలిగా కోరే లలిత, ఉపాధ్యక్షురాలిగా మిద్దెపాక మాధవి, ప్రధాన కార్యదర్శిగా బడుగు సునీత, కోశాధికారిగా కూతురు నీలమ్మ, సహాయ కార్యదర్శిగా వల్లెపు శిరీషలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్బు ప్రకాష్ రెడ్డి, మారేపల్లి రవీందర్, కుమారస్వామి, నిమ్మల రమేష్,ఉపసర్పంచ్ రావుల శ్రీను,బండారి పైడి,బడుగు అశోక్, శంకరాచారి, వీరన్న, కుమారస్వామి, కొమ్ముల విష్ణు,తక్కల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# కుంట లో బోరు వేస్తుండగా అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

**పెద్దయ్య కుంట ఆక్రమణ పై**

**స్థానికుల ఆగ్రహం**

**అధికారులకు సమాచారం**

**చేరవేసినా గ్రామస్తులు**

వరంగల్ సిటి మార్చి12 ప్రభాతవార్త



పెద్దయ్య కుంట భూమి లో అక్రమంగా కొందరు బోరు బావి వేసే ప్రయత్నం చేస్తుండగా ఖిలా వరంగల్ రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పనులను అడ్డుకున్నారు. ఖిలా వరంగల్ మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన పెద్దయ్య కుంట గత కొంతకాలంగా ఆక్రమణకు గురవుతుందని స్థానికులు మొరపెట్టుకుంటున్నారు. ఊరు పోలల్లో పంట వేసుకొని బ్రతుకడానికి ఏర్పాటు చేసుకున్న పెద్దయ్య కుంట ను కబ్జా చేశారని గ్రామస్తులు అన్నారు. గురువారం రోజున కబ్జదారుల తరుపున కొందరు పెద్దయ్య కుంట లో బోరు వేసే ప్రయత్నం చేస్తుండగా స్థానికులు గమనించి సంబంధిత అధికారుల కు సమాచారం చేరవేశారు. చెరువు శిఖం భూమి కావడంతో ఇరిగేషన్ అధికారులు చేరుకొని బోరు పనులు నిలిపి వేసే ప్రయత్నం చేశారు. కాని కబ్జాదారులు వెనకడుగు వేయక పోవడం తో గ్రామస్తులు ఖిలా వరంగల్ రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. దాని తో రంగం లోకి దిగిన మండల రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పనులను నిలిపివేశారు. పైగా భాదిత గ్రామస్తులకు అండగా ఉంటామని తెలిపినట్టు సమాచారం.




## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా.వన్నాల వెంకటరమణ

వర్ధన్నపేట/మార్చి 12 ప్రభాత వార్త



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా.వన్నాల వెంకటరమణ నియామకం అయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం ఈనెల 12 నుండి అమలులోకి వస్తుందని ప్రకటించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు ను తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియామకమైన డా.వన్నాల వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు చేశారు. గతంలో డా.వన్నాల వెంకటరమణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. తన సేవలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తనకు బాధ్యతను అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావుకు , రాష్ట్ర నాయకులకు, జాతీయ బీజేపీ నాయకత్వానికి వెంకటరమణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డా.వన్నాల వెంకట రమణ బాల్యం నుండి స్వయంసేవక్, శ్రీ గురుకుల విద్యాలయం, మహేశ్వరం, నర్సంపేటలో 5వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యనభ్యసించినారు. తన 910 వ తరగతి లో ముఖ్య శిష్యక్ గా, హై స్కూల్ రోజుల్లో వర్గల్లో ఆర్ఎస్ఎస్ శిబిరాలకు హాజరయ్యేవారు. వెంకటరమణ తండ్రి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు , బీజేపీ మాజీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గా ఉన్నారు. జన సంఘ్ తదనంతరం.. బీజేపీలో ఉండి ఒక పర్యాయం వర్ధన్నేఎట ఎమ్మెల్యేగా సేవలందించారు. వన్నాల వెంకటరమణ వృత్తిరిత్య డాక్టర్. వీరు ఎం.డి.ఎస్, పి.హెచ్.డి దంతవైద్య నిపుణులుగా ప్రొఫెసర్ గా దేశ విదేశాలలో తమదైన విశిష్ట సేవలందించారు. అంతేకాకుండా డా.వన్నాల వెంకట రమణ ఇరవై ఏళ్లుగా వాక్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. సుమారుగా 500 కుటుంబాలకు ప్రతీ నెల 10 కిలోల సన్నబియ్యం, తల్లి/తండ్రిని కోల్పోయిన, అనాథ పిల్లలకు తమ చదువులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు పాఠశాల, కళాశాల ఫీజులు కడుతూ ఎందరో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, పరీక్షా సామగ్రిని అందజేస్తూ పేద విద్యార్థుల చదువుకు ఆర్థికంగా సహకరిస్తు ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రంలో, వరంగల్ జిల్లాలోని ప్రజలతో మమేకమై బీజేపీ ప్రతీ కార్యకర్తతో, నాయకులతో కలిసి పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని వెంకటరమణ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కూసం రాజమోళికి మంత్రి కొండా సురేఖ నివాళి

గీసుగొండ, మార్చి 12 ప్రభాతవార్త.

వరంగల్ జిల్లా గీసుగొండ మండలం గంగదేవిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కూసం రాజమోళి ఇటీవల పరమపదించిన నేపథ్యంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి రాజమోళి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి కూసం రాజమోళి చేసిన సేవలను మంత్రి స్మరించుకున్నారు. గంగదేవిపల్లి గ్రామ అభివృద్ధిలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించిన మంత్రి, దేవుడు వారికి ఆత్మస్థైర్యం ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు.

## ఆజాంజాహి మిల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ప్రభుత్వం గౌరవించాలి**

**రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి**

వరంగల్ సిటీ మార్చి 12 ప్రభాతవార్త



అజంజహి మిల్ కార్మికులకు గతంలో 134 మందికి ఇంటి స్థలాలు కేటాయించిన విధంగా మిగిలి ఉన్న 318 మందికిఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ బుధవారం వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై అజాంజాహి మిల్లు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కారణంగా పోచమ్మమైదాన్ నుంచి వెంకట్రామా కూడలి వరకు వాహనాలు నిలవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. 26 అక్టోబర్ 2021లో భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. మిల్లు భవనం అక్రమ రిజిస్ట్రేషన్ పై విచారణ జరిపి బాధ్యులను అరెస్టు చేయాలని కోరారు. ప్రభుత్వం దిగివచ్చి కార్మికులకు ఇళ్ల పట్టాలు ఇచ్చేవరకు పోరాటం ఆపేది లేదని కార్మిక కుటుంబాలు ఈ వేదికగా హెచ్చరిక జారీచేశారు. స్థానిక మంత్రి చొరవ చూపి వీలైనంత త్వరలో ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. వాహన రద్దీలో అత్యవసర వైద్య వాహనం గంటకు పైగా చిక్కుకోవడం పోలీసులు రాకపోవడంతో పోలీస్ సిబ్బందిపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు.

## ప్రజాప్రతినిధులు ప్రగతి ప్రణాళిక తో పనిచేసి ఆదర్శ ప్రతి నిధులుగా నిలవాలి

గీసుగొండ మార్చి 12 ప్రభాతవార్త .




"ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణపై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సు లో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఉకల్ క్రాస్ వద్ద ఎస్ ఎస్ గార్డెన్స్ లో కార్యాచరణపై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సు కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు అమలు చేస్తున్న 99 రోజుల కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. నూతన ప్రజాప్రతినిధులకు ప్రాథమిక అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది .ప్రతి గ్రామపంచాయతీలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు .స్వయం సమృద్ధితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకొని సక్రమంగా పాలన చేస్తే మంచి పేరు వస్తుందని అన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించడం, పెండింగ్ సమస్యలను పరిష్కరించడం, పారిశుధ్యం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాలన్నారు.

## పూణే జాతీయ ఖోఖో పోటీలకు పీడీ స్వప్న ఎంపిక

**గీసుగొండ ముద్దుబిడ్డ ప్రతిభకు రాష్ట్ర స్థాయి గుర్తింపు**

గీసుగొండ మార్చి 12 ప్రభాతవార్త



గీసుగొండ గ్రామానికి చెందిన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ " వీరగోని స్వప్న" జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికై గర్వకారణంగా నిలిచారు. మహారాష్ట్రలోని పూణేలో ఈ నెల 17 నుంచి 23 వరకు నిర్వహించనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ నేషనల్ లెవల్ ఖోఖో ఛాంపియన్‌షిప్‌లో ఆమె పాల్గొననున్నారు. క్రీడల పట్ల ఉన్న అంకితభావం, నిరంతర సాధనతో స్వప్న ఈ స్థాయికి చేరుకోవడం విశేషం. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తున్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఆమె ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో స్వప్నను విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## ఎస్సి సబ్ ప్లాన్ నిధులతో 4 సీసీ రోడ్ల ప్రారంభం

గీసుగొండ, మార్చ12 ప్రభాతవార్త.



శాయంపేట (హ) గ్రామంలో ఎస్సి సబ్ ప్లాన్ నిధుల కింద మంజూరైన నాలుగు నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి తోడ్పడే ఈ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు రాకపోకలు సులభం అవుతాయని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జూల రమేష్, వార్డ్ సభ్యులు గాలి అనిల్, కొంగర సారిబాబు, సుధామళ్ళ పవన్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు దాడి శివ, కొంగర లోకేష్, గాలి అనిల్, దార సిద్దు హాజరయ్యారు. గ్రామస్థులు కొంగర భాస్కర్, కొంగర యాకయ్య, మదాసి పౌలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

గీసుగొండ, మార్చి 12 ప్రభాతవార్త

వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఎలుకుర్తి హవేలీ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం మరియు పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.పీ. రంగనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు నూతన పదాధికారులుగా ప్రమాణ స్వీకారం చేసి, పాఠశాల పాలనా విధానాలపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని సూచించారు. స్వపరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థులు నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి భవిష్యత్తు విజయవంతం కావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజాపాలనలో సంక్షేమానికి పెద్దపీట

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజాపాలనలో సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రజాప్రతినిధులకు గురువారం జిల్లాకేంద్రంలోని పద్మశాలి కళ్యాణమండపంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, డీసీపీ బి.రాజమహేంద్రనాయక్, అదనపు కలెక్టర్ బెన్‌షాలోం, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ చైర్‌పర్సన్‌లు కడకంచి బాలమణి, తాటికొండ వినయ్‌కుమార్, వైస్‌చైర్‌పర్సన్‌లు భూష పర్వతాలు, నీల రాజమ్మ హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా శిక్షణలో ఘన, ద్రవ్య వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్యం, తాగునీటి నిర్వహణ, ఆరోగ్యం, గృహ నిర్మాణం చేపట్టే కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు వివరించి అవగాహన కల్పించారు.

**- రహదారుల భద్రత, అరైవ్ అలైవ్ కార్యక్రమం..: డీసీపీ రాజమహేంద్రనాయక్**

బయటకు వెళ్లిన ప్రతీఒక్కరు క్షేమంగా ఇంటికి తిరిగి రావాలనేది ఈ అరైవ్ - అలైవ్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతీఒక్కరూ ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, మానవ తప్పిదాలతో జరిగే ప్రమాదాలను అరికట్టడంలో అందరి భాగస్వామ్యం ఉండాలన్నారు. 18ఏళ్ల పైబడిన వారు మాత్రమే వాహనాన్ని నడపాలని, తాగి వాహనాన్ని నడపకూడదని, మాదకద్రవ్యాలను జిల్లా నుంచి పారద్రోలాలని, అందరూ సైబర్‌మోసాలపట్ల చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే మాదకద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞచేసి,



అవగాహన కల్పించారు.

**- వ్యవసాయ యాంత్రీకరణ పథకంపై అవగాహన..: డీఏఓ**

మే4 నుంచి 9వరకు చేపట్టే కార్యక్రమంలో వ్యవసాయ యాంత్రీకరణపథకం కింద వ్యవసాయ పరికరాల పంపిణీ, మట్టి ఆరోగ్యంపై రైతులకు అవగాహన, పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ, నులిపురుగుల నివారణ శిబిరాలు, చెరువుల పూడికతీత, చేపలఉత్పత్తి, పెంపు, రైతువేదికల వారీగా ఎరువుల వాడకం, స్వయం సహాయక సంఘాలకు ఎరువుల దుకాణాల లైసెన్స్ జారీ చేసే ప్రక్రియ చేపట్టడం, వానాకాలం పంటపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులతో చర్చలు, కృత్రిమ గర్భధారణపై అవగాహన, రైతులు, శాస్త్రవేత్తలతో కూరగాయలు, పామ్‌ఆయిల్ సాగు విస్తీర్ణంపై అవగాహన, ఉత్తమ రైతులకు సన్మానం, సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన, గోదాముల శంకుస్థాపన, వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన వంటి కార్యక్రమాలపై శిక్షణ అందించడం జరిగింది.

**- పాఠశాల-కళాశాల విద్యను బలోపేతం చేయడం..:**

ఈనెల 6నుంచి 12వరకు చేపట్టే పాఠశాల, కళాశాల విద్యపై విద్యాశాఖ ఏడీ మాట్లాడుతూ పాఠశాల, కళాశాల విద్యను బలోపేతం చేయడం, పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు మెరుగుపర్చడం, ప్రొఫెసర్



జయశంకర్ బడిబాట, డిజిటల్ తరగతులు, రికార్డుల నిర్వహణ, విద్యావారోత్సవాలు, సమ్మిళిత విద్యావిధానం, భవిత కేంద్రాల ఏర్పాటు విద్యార్థులకు సౌకర్యవంతమైన సురక్షిత వాతావరణం కోసం జరిపే ఈ కార్యక్రమాలపై శిక్షణ అందించారన్నారు. అదేవిధంగా సర్పంచ్‌లకు శిక్షణలో వారి సందేహాలకు సమాధానం ఇచ్చి నివృత్తి చేశారు. ఈమేరకు పాఠశాల విద్యలో తెలంగాణలోనే జనగామ జిల్లా ఉత్తమమని జిల్లా కలెక్టర్ కొనియాడారు.

అదేవిధంగా మహిళా సాధికారత, స్త్రీ శిశు సంక్షేమం, బాలల సంరక్షణపై, పట్టణ పేదరిక నిర్మూలన, పర్యావరణం, అటవీసంరక్షణపై, నర్సరీలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం, అనంతరం ప్రభుత్వం ఆరుగ్యారంటీల పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్న వివిధ రకాల పథకాలను ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులకు క్షుణ్ణంగా వివరించి అవగాహన కల్పించారు. అనంతరం పంచాయతీరాజ్ చట్టం, మున్సిపాలిటీ చట్టంపట్ల అవగాహన కల్పించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ ప్రణాళికపై ప్రతిజ్ఞ చేశారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ప్రజాప్రతినిధులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు, డీఏఓ, డీవైఎస్‌ఓ, డీసీపీఓ, జిల్లాలోని అన్నిగ్రామాల సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో తహసిల్దార్‌ల బదిలీలు

**- వెంటనే విధుల్లో చేరాలని కలెక్టర్ ఆదేశాలు**

**జనగామ టౌన్, మార్చి 12 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాలో తహసిల్దార్‌లను బదిలీచేస్తూ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశాలు జారీచేశారు. ఈసందర్భంగా జిల్లా వ్యాప్తంగా 13మంది తహసిల్దార్‌లను బదిలీ చేయగా వారిలో కలెక్టర్ కార్యాలయం నుంచి డి.స్వప్న స్టేషన్‌ఘన్‌పూర్‌కు బదిలీ కాగా, స్టేషన్‌ఘన్‌పూర్‌లో విధులు నిర్వహిస్తున్న డి.వెంకటేశ్వర్లు కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా బదిలీచేశారు. అలాగే ఆర్డీవో కార్యాలయం నుంచి జాఫర్‌గడ్‌కు పి.శ్రీనివాసరెడ్డి బదిలీ కాగా, కలెక్టర్ కార్యాలయం నుంచి ఎ.ఆండాలు లింగాలఘణపురంకు బదిలీచేశారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయం నుంచి ఎస్.చంద్రశేర్‌రెడ్డి ని డీపీఏ ఆర్డీఓ కార్యాలయంకు బదిలీచేశారు. లింగాలఘణపురం నుంచి పి.రవీందర్ ఎస్‌డీసీ యూనిట్ 1కు బదిలీ చేశారు. అలాగే జనగామ నుంచి మోసిన్‌ను తరిగొప్పులకు బదిలీచేయగా, తరిగొప్పులలో విధులు నిర్వహిస్తున్న ఎం.మహిపాల్‌రెడ్డిని జనగామకు బదిలీచేశారు. అదేవిధంగా జఫర్‌గడ్‌లో విధులు నిర్వహిస్తున్న బి.రాజేష్‌ను రఘునాథపల్లికి బదిలీచేయగా, రఘునాథపల్లిలో విధులు నిర్వహిస్తున్న ఫణికుమార్‌ను కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా బదిలీచేశారు. డీసీ యూనిట్ 1నుంచి సిహెచ్.రజిత ను కలెక్టర్ కార్యాలయం సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. అలాగే కొడకండ్లలో విధులు నిర్వహిస్తున్న చంద్రమోహన్‌ను కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా బదిలీచేశారు. దేవరుప్పులలో విధులు నిర్వహిస్తున్న అనిల్‌బాబును కొడకండ్లకు బదిలీ చేశారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

**- ఇంటర్ పరీక్షలకు వందమంది గైర్హాజరు**

**- డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి**

**జనగామ టౌన్, మార్చి 12 ప్రభాతవార్త :**

జనగామ జిల్లావ్యాప్తంగా 12వరోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 16పరీక్షా కేంద్రాలలో 12వరోజు మొదటి సంవత్సరం జనరల్ 3477మంది విద్యార్థులకు గాను 52మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 3425 (98.50శాతం) విద్యార్థులు హాజరయ్యారన్నారు. అదేవిధంగా ఒకేషనల్ గ్రూపుకు సంబంధించి మొత్తం 640మంది విద్యార్థుల హాజరుకు గాను 48మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 592 (92.50శాతం)మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. జనరల్, ఒకేషనల్ మొత్తం విద్యార్థులు 4117మంది విద్యార్థులకు గాను 100మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, మొత్తం 4017 (97.57శాతం)మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని డీఐఈవో తెలిపారు. జనగామలోని పలు పరీక్షా కేంద్రాలతోపాటు నర్మెటలోని పరీక్షా కేంద్రాలను డీఐఈఓ కె.జితేందర్ సందర్శించి పరిశీలించగా, డెక్‌సభ్యులు కె.సునంద జనగామలోని పరీక్షాకేంద్రాలను, వి.శేఖర్ దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ జిల్లా వ్యాప్తంగా పలు సెంటర్లు సందర్శించారన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు సజావుగా ముగిసాయని డీఐఈవో తెలిపారు.

## జనగామ వార్త



### శ్రీనివాస్ గౌడ్ రూ.21వేల విరాళం



**బచ్చన్నపేట, మార్చి 12 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం ఏర్పాటుకు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ రూ.21వేలను బాబు జగ్జీవన్‌రావు కమిటీకి విరాళంగా అందించారు. బాబు జగ్జీవన్‌రావు కమిటీ అధ్యక్షులు దత్రపు నరేష్, ఉపాధ్యక్షులు గొర్రె దేవదాస్, ప్రధాన కార్యదర్శి శ్రీపతి సురేష్, కార్యదర్శి గడ్డం అచ్చయ్య, కోశాధికారి జంధ్యాల ప్రవీణ్ కుమార్, గౌరవ సలహాదారులు కందుల గోపి, నల్ల శ్రీకాంత్, ఇంజ మనోహర్ ప్రత్యేక సలహాదారు శ్రీపతి ప్రశాంత్, దత్రపు దేవయ్య నల్లశ్రావణ్ కుమార్, ఇంజమల్లేష్ శ్రీపతి చిరంజీవి లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఏర్పాటుకు కులపెద్దలు జంధ్యాల ఉమేష్ చంద్ర, గొర్రె చంద్రయ్య, దత్రపులాజర్, నల్ల నరసయ్య, శ్రీపతి యాదగిరి, ఇంజపరశురాములు, నల్ల మహేందర్ శ్రీపతి నరేష్, గొర్రె రాములు, శ్రీపతి మల్లయ్య, జంధ్యాల వెంకటయ్య కులస్తులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ చిన్నారులకు దుస్తులు పంపిణీ



**నర్మెట, మార్చి 12 ప్రభాతవార్త :**

నర్మెట్ట గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ గోపగోని శ్రీధర్ ఆధ్వర్యంలో నర్మెట్ట గ్రామంలోని ఐదు అంగన్వాడీ సెంటర్‌లలోని చిన్నారులకు ప్రభుత్వం ఇచ్చే పాఠశాల యూనిఫామ్ (దుస్తులను)లను అంగన్వాడీ టీచర్‌ల ఆధ్వర్యంలో సర్పంచ్ శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరై దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం ద్వారా అందిచే పోషకహారం ఎలాంటి అవకతవకలు లేకుండా అందించాలన్నారు, అలాగే చిన్నారులకు అవసరమైనా ఆటవస్తువులను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొలెపాక స్వామి, వార్డు సభ్యులు పొన్నం బాలకృష్ణ, పాతూరి ప్రశాంత్, గుర్రాల పద్మ, కూకట్ల మమత, కోలేపాక యాదగిరి, నిమ్మకంటి బాపూరాజు అంగన్వాడీ టీచర్‌లు రజిత కుమారి, విజయలక్ష్మీ, శోభదేవి, స్వరూప రాణి, సృజన, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

రఘునాథపల్లి, మార్చి 12 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లలు అందరూ ఉత్సహంగా ఉపాధ్యాయులవలె పనిచేశారు. డిఈఓగా టి.జశ్వంత్, ప్రధానోపాధ్యాయులుగా సిహెచ్.గాయత్రి వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రధానపాధ్యాయుడు ఏ. యాదవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పిల్లలు అందరూ వారివారి విధులను చక్కగా నిర్వహించారని, భవిషత్తులో కూడా పిల్లలందరూ తాము కోరుకున్న రంగంలో ఉద్యోగాలు, పాదించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులందరు విద్యార్థులను వారికి మార్గనిర్దేశం చేశారు. అనంతరం భోధనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

# మతాలకు అతీతంగా ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి కి పెద్దపీట

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ముస్లిం సోదరులకు బట్టల పంపిణీ**

**ఇఫ్తార్ విందులో పాల్గొని,**

**ప్రత్యేక ప్రార్థనలు**



చిట్యాల, మార్చి 12 ప్రభాతవార్త:

కుల మతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యకలాపాలకు పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. రంజాన్ మాసం నేపథ్యంలో మండల కేంద్రంలోని కౌసర్ మజీద్ ప్రాంగణంలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం అందించే బట్టలను పంపిణీ చేశారు. మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తుందని పేర్కొన్నారు. నిరుపేదలైన ముస్లిం సోదరులకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కౌసర్ మసీదుకు ప్రహరీ గోడ మంజూరు చేయాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ తౌటం లక్ష్మి ‌ ‌ ్మ అంతయ్య, మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ,ఆర్డీవో మోతిలాల్, తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, సీఐ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవిందర్, మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, మాజీ ఎంపిటిసి లు కటుకూరి పద్మా నరేందర్, దెబ్బేట అనిల్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యుడు తౌటం నవీన్, మజీద్ కమిటీ గౌరవ అధ్యక్షుడు మహమ్మద్ రాజ్ మహమ్మద్, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఎస్సై సతీష్ ను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

చిట్యాల, మార్చి 12 ప్రభాతవార్త:



చిట్యాల ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సతీష్ ను యూత్ కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, నాయకులు బొమ్మ కిరణ్, గోల్కొండ నాగరాజు, చిరంజీవి, టౌన్ అధ్యక్షుడు సుమన్, నవాబుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల నాగరాజు, చల్లగరిగా గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ల మహేష్, తిరుమలాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాంబాబు, గోపాలపురం గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేష్, నాయకులు బద్రి, శ్రీధర్, కేతిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఫోటో ఎగ్జిబిషన్

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-ప్రజా పాలన ప్రగతిలో ప్రత్యేక ఆకర్షణగా ఫోటో ప్రదర్శన**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-సంక్షేమ పథకాల ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



అభివృద్ధి- సంక్షేమ కార్యక్రమాలపై ఫోటో ఎగ్జిబిషన్‌ను వీక్షి ‌ ‌ ంచిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే.గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ శీలం. శ్రీనివాసరావు ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వీక్షి ‌ ‌ ంచారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను వారు పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించేలా ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం పట్ల డిపిఆర్ఓ శ్రీనివాసరావు ను, ఫోటో గ్రాఫర్ రంజిత్‌ను, సిబ్బంది పి.శ్రీనివాస్‌ను, ప్రవీణ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ‌ ‌ ్మ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**-మురుగు కాలువల శుభ్రం, దోమల మందు పిచికారీ**

కాటారం, మార్చి 12, ప్రభాతవార్త

కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని 11వ వార్డులో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. స్థానిక వార్డు సభ్యుడు జాడి రాజేష్ ఆధ్వర్యంలో వార్డు పరిధిలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత వీధుల్లో పేరుకుపోయిన చెత్తను, మురుగును తొలగించే కార్యక్రమం చేపట్టారు. వార్డులోని మజీద్ ప్రాంతంలో ఉన్న మురుగు కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయి ఉండటంతో, స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాటిని శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మహమ్మద్ షఫీర్ ఖాన్ స్వయంగా పర్యవేక్షి ‌ ‌ ంచి, పారిశుద్ధ్య కార్మికులకు తగు సూచనలు చేశారు. మురుగు నీరు నిలవకుండా ప్రవాహం సాఫీగా సాగేలా చర్యలు తీసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తగా మెయిన్ రోడ్డుతో పాటు 11వ వార్డులోని అన్ని వీధుల్లో దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు జాడి రాజేష్ మాట్లాడుతూ..వార్డును పరిశుభ్రంగా ఉంచడమే తమ లక్ష ‌ ‌ ్యమని, ప్రజలు కూడా తమ పరిసరాలను క్లీన్‌గా ఉంచుకుని సహకరించాలని కోరారు. మాజీ కో-ఆప్షన్ మెంబర్ అబ్దుల్ అజీజ్, దాదా మియా, పంచాయతీ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీనివాస కన్వెన్షన్ హాల్ ప్రమాదంపై కలెక్టర్ సీరియస్

**-మీడియా ప్రతినిధులకు కలెక్టర్ పరామర్శ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కన్వెన్షన్ హాల్‌లో గురువారం లిఫ్ట్ వైర్ తెగి జరిగిన ప్రమాదంలో గాయపడిన మీడియా ప్రతినిధులు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు.ప్రమాద ఘటన గురించి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న మీడియా ప్రతినిధులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని, ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి అవసరమైన అన్ని విధాల వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పెద్ద పెద్ద భవనాలలో భద్రతా ప్రమాణాలను పరిశీలించేందుకు ఫైర్, పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సమగ్ర తనిఖీలు చేపడతామని తెలిపారు. భవనాల నాణ్యత, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అనుమతులు లేకుండా నిర్మించిన కట్టడాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పెద్ద భవనాలకు నిబంధనల మేరకు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం ఉండాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ‌ ‌ ్మ, ఆర్ ఎం ఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 12 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో ప్రముఖ శాస్త్రవేత్తలు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిణామాలపై ఉపన్యాసాలు అందించారు. ఎన్ఐటీ వరంగల్‌కు చెందిన డాక్టర్ రాజేష్ కన్నా గ్రీన్ అండ్ సస్టైనబుల్ కెమిస్ట్రీ ఫర్ క్లీన్ ఎనర్జీ" అంశంపై ప్రసంగిస్తూ పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ కెమిస్ట్రీ ప్రాముఖ్యతను వివరించారు. సిఎస్ఐఆర్ సిఐఎం హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ జొన్నల కోటేష్ ఔషధ మొక్కల పరిశోధన నుంచి పరిశ్రమల వరకు జరిగే ప్రక్రియలను వివరించారు. ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ నరేంద్ర సస్టైనబుల్ బ్యాటరీల అవసరం, శక్తి నిల్వ సామర్థ్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## మొగుళ్లపల్లి ఎస్సైగా ఎం. సురేష్ బాధ్యతలు స్వీకరణ

మొగుళ్లపల్లి మార్చి 12 ప్రభాతవార్త :



మొగుళ్లపల్లి నూతన ఎస్సైగా ఎం.సురేష్ గురువారం ప్రొద్దున బాధ్యతల స్వీకరించారు. ప్రస్తుతం మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై బి.అశోక్ బదిలీపై వెళ్లారు.బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఎం.సురేష్ కు పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న బాధితులు నేరుగా పోలీసు స్టేషన్ లో సంప్రదించాలన్నారు

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి కాంగ్రెస్ కంపెనీ పరిధిలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా పనిచేసేందుకు నిరుద్యోగులైన యువతకు అవకాశం కల్పించడం జరుగుతుందని సాయి బాలాజీ అసోసియేట్ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ సంస్థ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో 26 మంది ప్రవేటు సెక్యూరిటీ గార్డుల కోసం 50 శాతం భూ నిర్వాసితులకు, మిగతా 50 శాతం కార్మిక కుటుంబాలకు స్థానిక నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ నెల 10 నుండి 17 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఉద్యోగం కోసం కనీసం 10వ తరగతి పాస్ అయి ఉండి 160 సెంటీమీటర్ల ఎత్తు కలిగి ఉండాలని వివరాలకు సూపర్వైజర్ బి సురేష్ మొబైల్ నెంబర్ 8008 728219 సంప్రదించాలని కోరారు.

## హత్య కేసులో నిందితునికి 10సంవత్సరాల జైలుశిక్ష

మహబూబాబాద్ క్రైమ్,మార్చి12,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలోని పెద్దవంగర పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో గురువారం మహబూబాబాద్ జిల్లా కోర్టులో నిందితుడు యాకయ్యకు 10సంవత్సరాల జైలుశిక్ష, 10వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళితే పెద్దవంగర మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన సోమనర్సమ్మ ఫిర్యాదు మేరకు నిందితుడు యాకయ్యపై కేసు నమోదు చేసుకొని విచారణ అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ తీర్పు వెలువరించారు. ఈ కేసులో బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా కృషిచేసిన దర్యాప్తు అధికారులు, ప్రభుత్వ న్యాయవాది, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించారు.

# ఎమ్మెల్యే సారు మీరైనా ఇందిరమ్మ ఇంటి బిల్లు ఇప్పించరూ..!

**-ఇల్లు పునాదులు కట్టినా బిల్లు రాలే**

**-అధికారులకు పలుమార్లు చెప్పినా ఫలితం శూన్యం**

**బయ్యారం, మార్చి12, ప్రభాతవార్త:**

ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ వచ్చిన తర్వాత నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రవేశపెట్టారు. మండలంలో మొదటి విడుతలో సుమారుగా 500ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అధికారులు పంపిణీ చేశారు. ఇంతవరకు బానే ఉన్నా.. మొదటి విడుత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ముగుస్తున్నా కొంతమందికి నేటికీ ఒక్క విడత కూడా ఇందిరమ్మ బిల్లులు రాకపోవడంతో లబ్ధిదారులు అప్పుల ఊబిలో కూరుకపోతున్నారు. వివరాల్లోకి వెళితే



మండలంలోని ఇర్సులాపురం గ్రామపంచాయతీలో సూర్నపాక చార(సావిత్ర) భర్త నగేష్ ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడుతలో ఇందిరమ్మ ఇంటి పట్టా తీసుకున్నామని ఇళ్ల మంజూరుతో ఇంటి నిర్మాణం చేపట్టి పునాది, బెస్‌మెంట్ లెవల్ వరకు పూర్తి చేసినా నేటి వరకు ఒక్క బిల్లు కూడా అధికారులు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎప్పటికప్పుడు ఇంటి నిర్మాణం పర్యవేక్షిస్తున్నా బిల్లు మాత్రం మంజూరి కాలేదని దీనిపై గత తొమ్మిది నెలల నుండి బిల్లు కోసం తిరుగని ఆఫీస్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఇంటి నిర్మాణ బిల్లు మాత్రం రాలేదని కన్నీటిపర్యాంతమయ్యారు. దీనిపై గురువారం చర్లపల్లి గ్రామానికి చెక్కుల పంపిణి కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేను కలసి ఆవేదన తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే సంబందిత అధికారులకు సమాచారం అందించి బిల్లు వచ్చే విధంగా చూస్తానని హామి ఇచ్చారు. దీనిపై ఇర్సులాపురం పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా ఇందిరమ్మ యాప్‌లో లోకేషన్ టెక్నికల్ ఇబ్బందుల వలన వారికి జాప్యం జరిగిందని దీనిపై పై అధికారుల దృష్టికి తీసుకవెళ్లినట్లు తెలిపారు.

## 14న ఉగ్గంపల్లిలో మెగా హెల్త్‌క్యాంప్

**చిన్నగూడూరు, మార్చి12, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం చిన్నగూడూరు మండలంలోని ఉగ్గంపల్లి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 14న మెగా హెల్త్‌క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రైతులకు సబ్సిడీ వ్యవసాయ పరికరాల పంపిణీ

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**బయ్యారం, మార్చి12, ప్రభాతవార్త:**




రైతులకు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకరావాలనే లక్ష్యంతో ప్రభుత్వం సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం చర్లపల్లి గ్రామపంచాయతీలో మండల వ్యవసాయ అధికారి రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కనకయ్య ఏడిఏ శ్రీనివాసరావుతో కలసి రైతులకు సబ్సిడీ వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. మండలానికి చెందిన రైతులకు బ్యాటరీ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు, బ్రష్ కట్టర్లు తదితర వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఫయాజ్, నాగరాజు, లింగ్య తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో కంటి ఆపరేషన్లు

**-సర్పంచ్ దాతృత్వం**

**గార్ల, మార్చి12, ప్రభాతవార్త:**



గార్ల మండలంలోని ఏడుగురికి సొంత ఖర్చులతో కంటి ఆపరేషన్‌లు చేయించి పెద్దకిష్టాపురం సర్పంచ్ గంగావత్ రాంసింగ్ నాయక్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని అంజనాపురం గ్రామానికి చెందిన గంగావత్ దస్మా, వాంకుడుతో బుజ్జి, వాంకుడోతు అచ్చమ్మ, కమ్లి, ఆంగోతు పీరి, కోటగ్డకు చెందిన గంగావత్ బాబు, వెంకట్రాం లకు కంటి ఆపరేషన్‌లు చేయించారు. వారి జీవితాల్లో వెలుగులు నింపిన సర్పంచ్‌ను పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## కళ్యాణ చెక్కుల పంపిణీ

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**బయ్యారం, మార్చి12, ప్రభాతవార్త:**



బయ్యారం మండలం చర్లపల్లి గ్రామపంచాయతీలో తహశీల్దారు నాగరాజు అధ్యక్షతన జరిగిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య 70మంది లబ్ధిదారులకు 70లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక ఒత్తిడిలను తట్టుకొని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా పైరవీలు లేకుండా నిరుపేదలైన ఎంతోమంది పేద ప్రజలకు ధరఖాస్తు చేసుకున్న కొన్ని రోజులకే చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, సర్పంచ్‌లు భూక్య ప్రవీణ్‌నాయక్, బాలకృష్ణ, పార్వతి, లింగానాయక్, సీఐ రవీందర్, ఎస్సై తిరుపతి, ఆర్ఐలు సందీప్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి సాగర్

**చిట్యాల, మార్చి 12 ప్రభాతవార్త :**

మండలంలోని గోపాలపురం, తిరుమలాపురం గ్రామాలకు చెందిన నీలం వీరక్కప్రథమ వర్ధంతి , తిరుమలాపురం గ్రామానికి చెందిన కోపగాని మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పరామర్శించి ఓదార్చారు. వీరక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట బి ఆర్ఎస్ నాయకులు కొండ కృష్ణ, కార్త్రేవుల కుమార్, శ్రీరాం సదయ్య, శ్రీనివాస్, రాజు, రఘు, వీరస్వామి, తిరుమలాపురం నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇక సురేష్ బాబు, ప్రశాంత్ , కుమారస్వామి, సదానందం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ముల్కనూరులో మెగా హెల్త్ క్యాంప్

**గార్ల, మార్చి12, ప్రభాతవార్త:**



గార్ల మండంలోని ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి.రవిరాథోడ్ ఆదేశాల మేరకు గురువారం మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయగా జిల్లా ప్రోగ్రాం అధికారి సారంగం, ఉప సర్పంచ్ కోటేశ్వరరావు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. హెల్త్ క్యాంపులో నోడల్ ఆఫిసర్ డాక్టర్ ప్రత్యూష, ఆయా విభాగాల వైద్యులు సంధ్య, దివ్య, నవీన, ఈశ్వర్, వసుమతి, శృతి పాల్గొని 211మంది వైద్య పరీక్షలు నిర్వహించి 26మందికి టీ హబ్ ద్వారా రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లోక్య, ఇస్మాయిల్, వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఇతర వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదొవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

**చిన్నగూడూరు, మార్చి12, ప్రభాతవార్త:**



చిన్నగూడూరు మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పదొవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు సోషల్ మాధ్యమాలకు దూరంగా ఉంటూ ప్రశాంతమైన వాతావరణంలో చదువుకొని పదొవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధంగా ఉండాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. మండల విద్యాధికారి రవికుమార్, పాఠశాల ఇంచార్జ్ హెచ్.ఎం రెహమాన్, సుగుణాకర్, వెంకట్రాంనర్సయ్య, నాగేశ్వరరావు, సతీష్, వెంకన్న, నాగేశ్వర్, విమలాదేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ శబరీష్‌ను కలసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**గార్ల, మార్చి12, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్‌ను తన కార్యాలయంలో గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని శాంతిభద్రతల గురించి ఎస్పీతో ఎమ్మెల్యే చర్చించినట్లు సమాచారం. ఎమ్మెల్యే వెంట బయ్యారం, గార్ల సొసైటీ మాజీ చైర్మన్‌లు మూల మధుకర్ రెడ్డి, వడ్లమూడి దుర్గాప్రసాద్, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్, ఉన్నారు.



## విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించే సాధనమే యోగా

### - కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాపరెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 12 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీలో ఏడు రోజుల యోగా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని తగ్గించడానికి యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనమని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. కేయూ స్వర్ణోత్సవ వేడుకల



సందర్భంగా డీన్ విద్యార్థి వ్యవహారాలు, యోగాకేంద్రం ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్‌క్లబ్ వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్, సాంకేతిక కళాశాల సహకారంతో నిర్వహిస్తున్న ఏడురోజుల యోగా శిక్షణా కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం కళాశాల ప్రాంగణంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా అత్యంత ముఖ్యమని తెలిపారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో విద్యార్థులు పాఠ్యభారం, పోటీ పరీక్షలు, భవిష్యత్ లక్ష్యాలు వంటి కారణాలతో మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కేయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమణ అధ్యక్షత వహించారు. యోగా శిక్షకుడు, సుభాష్, యోగా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు డి.భాగ్యలక్ష్మి, ఎం.వెన్నెల, డి.ప్రియాంక, రుమానా అబిదీన్, డాక్టర్ బి.నిరంజన్, డాక్టర్ టి.రాధిక, డి.భాగ్యలక్ష్మి ఎం.వెన్నెల, డి.ప్రియాంక, రుమాన, అభిదిన్‌లు పాల్గొన్నారు.

## యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 12 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకొని ఫిట్ ఇండియా/ఒబెసిట్ ఫ్రీ ఇండియా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గురువారం ఉదయం వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మీరట్ నుండి మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చిన ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, మిషన్ హెల్త్ భారత్ వ్యవస్థాపకురాలు, పానీపూరి వాలిగా ప్రసిద్ధి చెందినా తాప్సి ఉపాధ్యాయ (ప్రజల్లో బీటెక్ ప్రసిద్ధి )ను శాలువా, జ్ఞాపికతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె చేపట్టిన మిషన్ హెల్త్ భారత్" యాత్రను వైస్ చాన్సలర్ ప్రశంసించారు. భారతదేశంలో పెరుగుతున్న స్థూలకాయం సమస్యను తగ్గించాలనే లక్ష్యంతో తాప్సి ఉపాధ్యాయ గత నాలుగు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తాప్సి ఉపాధ్యాయతో కలిసి వచ్చిన పరిశోధకులు, విద్యార్థులను కూడా వైస్ చాన్సలర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం పాల్గొన్నారు.



## 13న మండలంలో తెలంగాణ క్రీడల పాఠశాల ప్రవేశం

### పరీక్షలు మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్రావు

*నరసింహుల పేట మార్చి 12 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 13 తెలంగాణ క్రీడల పాఠశాలలో ప్రవేశాల కోసం ఎంపిక పరీక్షలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు తెలిపారు.



ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2026 27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆకింపేట కరీంనగర్ అదిలాబాద్ హనుమకొండ ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ క్రీడలు పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశాల కొరకు ఈ ఎంపికలు జరుగుతున్నాయి ఆసక్తి కల విద్యార్థులు 12వ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ పాఠశాలలో ప్రవేశం కోసం 2017 సెప్టెంబర్ 1 నుండి 2018 ఆగస్టు 31 మధ్య జన్మించిన విద్యార్థులు మాత్రమే ఈ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రవేశాల కోసం హాజరయ్యే విద్యార్థులు 13వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ హై స్కూల్లో తమ తల్లిదండ్రులతో కలిసి హాజరు కావాలని సూచించారు.

## కేయూ మహిళల జిమ్నాస్టిక్ జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 12 ప్రభాతవార్త :*




కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మహిళల జిమ్నాస్టిక్ జట్టును ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చండీగడ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని ఆచార్య వెంకయ్య తెలిపారు.

## విద్యార్థులు ఉద్యోగులతో మల్లన్న ముఖాముఖి

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 12 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, బోధన, బోధనేతర ఉద్యోగుల సమస్యలను తెలుసుకోవటానికి శుక్రవారం మార్చి 13న విశ్వవిద్యాలయం సెనేట్ హాల్ నందు ఉదయం 11 గంటలకి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొనాలని కాకతీయ విశ్వవిద్యాలయం బీసీ టీచర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు డాక్టర్ గడ్డం కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, కాంట్రాక్ట్ అధ్యాపకులు, పార్ట్ టైం అధ్యాపకులు నాన్ టీచింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోటానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విశ్వవిద్యాలయంలో ముఖాముఖిగా పాల్గొంటున్నారు కాబట్టి సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లడం ద్వారా ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే అవకాశం ఏర్పడుతుందని, మల్లన్నతో జరిగే ముఖాముఖి కార్యక్రమానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి టీచర్స్ అసోసియేషన్ సలహాదారులు డాక్టర్ తిరునహరి శేషు, ఉపాధ్యక్షులు డాక్టర్ బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, డాక్టర్ దేవేంద్రచారి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.






## యువత చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దు ఎస్సై గంగారపు కరుణాకర్

*ఇనుగుర్తి, మార్చి 12, ప్రభాతవార్త:*

యువతరం వీలైతే దేశానికి సేవ చేయాలని కానీ దేశానికి భారం కాకూడదన్నారు. డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టడంలో యువతదే కీలక పాత్ర అని ఇనుగుర్తి ఎస్సై గంగారపు కరుణాకర్ అన్నారు. గురువారం నాడు చిన్ననాగారం గ్రామంలో పోలీస్ శాఖ తరపున యువతకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక ముత్యాలమ్మ తల్లి దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులు, యువకులతో మాట్లాడుతూ... నేటి ప్రపంచంలో సామాజిక



మాధ్యమాల్లో చూపించే చెడుకు యువత ప్రభావితం కాకుండా దానిలోని నీతిని గుర్తించాలన్నారు. ఒక వ్యక్తి జీవితంలో మొదటి 25 సంవత్సరాలు చాలా కీలకం అని కష్టపడి చదివి లక్ష్యాన్ని నెరవేర్చుకున్నట్లైతే జీవితం చాలా అందంగా ఉంటుందన్నారు. గంజాయి, గుట్కా సిగరెట్, వంటి వాటికి బానిసలైతే సర్వస్వం కోల్పోవాల్సి వస్తుందన్నారు. యువత చెడుకి దూరంగా ఉండాలని, మన తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని దిశానిర్దేశం చేశారు. యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని నెరవేర్చుకునే దిశగా కృషి చేయాలి అంతేగాని అనవసర చెడు వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రులు, దేశానికి భారంగా మిగలకూడదన్నారు. భారత దేశ పౌరులుగా పుట్టడం మన అదృష్టమని, భారత పౌరులుగా దేశానికి ఏదోరకంగా ఉపయోగపడాలి అన్నారు.గ్రామ సర్పంచ్ చెడుపాక సుజాత యాకన్న, ఉపసర్పంచ్ తుమ్మనపల్లి సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరు అశోక్ గౌడ్, పైడి యాకాంతం, వార్డు సభ్యులు చంద్రమోళి, బైరు వెంకటేశ్వర్లు, మునిగంటి రాజు, ధర్మయ్య, చెడుపాక సురేష్ ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రం సత్యం, బైరు శ్రీనివాస్, చెడుపాక యాకూబ్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## హామీలు అమలు పరచడంలో ప్రభుత్వం విఫలం

### టిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు రవిచంద్ర

*నరసింహుల పేట మార్చి 12 ప్రభాత వార్త*

హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు డి ఎస్ రవిచంద్ర అన్నారు. గురువారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్ల నాగన్న కూతురు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో అధికారులకు రావడానికి ఎన్నో హామీలు ఇచ్చి అధికారులకు వచ్చిన అనంతరం ఇచ్చిన హామీలన్నింటిని అమలు పరచడంలో విఫలం చెందారన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కే దామోదర్ రెడ్డి జగదీశ్వర్ బండ బిక్షం రెడ్డి బండి రమేష్ బొల్లం రమేష్ మిర్యాల వెంకన్న మంద వెంకన్న సురేష్ సలుగు వెంకన్న సంజీవ సోమ న్న పాల్గొన్నారు.



## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

**-కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్**

**-వ్యాపారులకు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన, పాంప్లెట్ల పంపిణీ**

**-సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలి**

*కాటారం, మార్చి 12, ప్రభాతవార్త*

ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు, ముఖ్యంగా వ్యాపారస్తులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ కోరారు. బుధవారం కాటారం మండల కేంద్రంలోని దుకాణదారులకు మరియు వివిధ వ్యాపారస్తులకు సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



పోలీసులు దుకాణ సముదాయాల వద్దకు వెళ్లి, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలతో కూడిన పాంప్లెట్లను పంపిణీ చేశారు. అనంతరం ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ..గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ అకౌంట్ నంబర్లు లేదా ఓటిపిలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియజేయవద్దని హెచ్చరించారు. ఆకర్షణీయమైన ప్రకటనలు, లాటరీల పేరుతో వచ్చే మెసేజ్‌లను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని లేదా సంబంధిత పోర్టల్‌లో రిపోర్ట్ చేయాలని వివరించారు. సమయానికి స్పందిస్తే పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

## నేనుసైతం ఆధ్వర్యంలో కార్మికులకు వస్త్రాల పంపిణీ

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి12,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ మున్సిపాలిటిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, ఏబీసీ సెంటర్ బాధ్యులకు నేనుసైతం స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో గురువారం 25వ వార్డులో పనిచేసే పారిశుద్ధ్య కార్మికురాలు గాజుల భాగ్యమ్మ, డ్రైవర్ జల్లె నవీన్, ఏబీసీ సెంటర్ బాధ్యుడు సుజిత్ కుమార్ వర్మ లకు నూతన వస్త్రాలు బహుకరించారు. 19వ తేది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమ తెలిపారు. కార్మికులకు ప్రతి నెల అందాల్సిన జీతాలు రాక నాలుగు నెలలు కావోస్తుందని, ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మున్సిపల్ కార్మికులకు జీతాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు మహ్మద్ సమీర్, సుమ పాల్గొన్నారు.



## అక్రమ సిలిండర్‌లు నిల్వ ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు

*మహబూబాబాద్ క్రైమ్,మార్చి12,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఇండెన్ ఏజెన్సీస్ షాప్‌ను గురువారం సివిల్ సప్లై, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీ చేయగా అక్రమంగా నిల్వఉంచిన హెచ్.పి గ్యాస్ సిలిండర్‌లు-3, ఇండెన్ సిలిండర్లు-1, 5కిలోల ఖాళీ సిలిండర్‌లు గుర్తించి స్వాదీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేశారు. స్వాదీనం చేసిన సిలిండర్‌లను హెచ్‌పి గ్యాస్ గోదాంకి తరలించారు. ఈ తనిఖీల్లో సివిల్‌సప్లై డిప్యూటి తహశీల్దారు సత్యనారాయణ, టాస్క్‌ఫోర్స్ సీఐ వసంత్‌కుమార్, సివిల్ సప్లై ఇన్‌స్పెక్టర్ వీరలక్ష్మి, ఎస్సై హుస్సెన్‌లు పాల్గొన్నారు.



## గిరిజన విద్యార్థుల నిరీక్షణకు తెర డిగ్రీ కళాశాల భవనం మంజూరు

*కొత్తగూడ మార్చి 12 ప్రభాత వార్త :*

ప్రాంత విద్యార్థుల దశాబ్దాల కల నెరవేరింది. మారుమూల ప్రాంతాల విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కాకూడదనే లక్ష్యంతో మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపి, రూ. 5 కోట్ల నిధులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని మంజూరు చేయించారు. మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు కిలోమీటర్ల మేర ప్రయాణం చేస్తూ పడుతున్న ఇబ్బందులకు ఇక స్వస్తి పలకనున్నారు. ఆర్థిక స్థోమత లేక, కార్పొరేట్ విద్యను అందుకోలేక



చదువు మధ్యలోనే ఆపేస్తున్న నిరుపేద విద్యార్థులకు ఈ కళాశాల ఒక గొప్ప అవకాశంగా మారనుంది. భవనం మంజూరైన వార్త తెలియగానే కొత్తగూడ మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు, యువత భారీ ఎత్తున తరలివచ్చి మంత్రి సీతక్క గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

“మంత్రి సీతక్క గారి చొరవతో ఏజెన్సీ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది పడింది. ఉన్నత విద్యను పేదలకు చేరువ చేయడమే లక్ష్యంగా మండలం ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తోందని వజ్జ సారయ్య, మండల పార్టీ అధ్యక్షుడు. అన్నారు. విద్యా రంగంలో కొత్త వెలుగులు మారుమూల అటవీ ప్రాంతాల్లో సైతం విద్యార్థులు రాణించాలనే మంత్రి సీతక్క ఆశయానికి ఈ నిధుల మంజూరు నిదర్శనమని స్థానిక నేతలు కొనియాడారు. ఈ భవన నిర్మాణంతో కొత్తగూడ ప్రాంతం విద్యా హబ్‌గా మారుతుందని విద్యార్థి లోకం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా నాయకురాలు శ్రీ కుంజ కుసుమాంజలిసూర్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్లా నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరనేని వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కర్ర జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజం సారంగం, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, మల్లెల రణధీర్, పాల్గొన్నారు.

## కేసముద్రం ఉన్నత పాఠశాల విద్యార్థుల కు ప్యాడ్స్ పంపిణి...

*కేసముద్రం మార్చి12 ప్రభాతవార్త......*

సత్య సాయి సేవా సమితి, కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కు రైటింగ్ ప్యాడ్ మరియు పెన్ 58 మంది విద్యార్థుల కు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి ప్రతినిధులు వోలం గోవర్ధనగిరి, సామల శ్రీనివాస్ లు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మ స్థైర్యం తో ఉండాలని, మానవ ప్రయత్నం లో ఎలాంటి లోపం లేకుండా ఉంటే దానికి ఫలితం అనుకూలంగా ఉంటుందని, సానుకూలంగా, పాజిటివ్ ఆలోచన ధోరణి కలిగి ఉండాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను గౌరవించాలని సమాజం లో ఉత్తమ పౌరులు గా ఎదగాలి అని ఆకాంక్షి ంచారు. ఇంకా ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు బి రాజు గారు, శ్రీనివాస్, నర్సింహా రెడ్డి, కుమారస్వామి, మధు, యాదగిరి, మదన్మోహన్, శ్రీనివాసులు, ముదిగిరి సదయ్య, విజయ్ చందర్, సురేష్, భద్రాసింగ్, నాగయ్య, శ్రీనివాస్, రాజేందర్, సత్యనారాయణ మరియు సమితి సభ్యులు పాల్గొన్నారు






## సిహెచ్‌సిని సందర్శించిన డిసిహెచ్ఓ

*గూడూరు, మార్చి 12, ప్రభాతవార్త*

గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని (సిహెచ్‌సి) మహబూబాబాద్ డిసిహెచ్ఓ చింత రమేష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా



ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డులో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న భోజన పదార్థాలను పరిశీలించారు. వైద్యం కొరకు ఆసుపత్రికి వచ్చే ప్రతిఒక్కరు తమ వెంట ఆధార్ కార్డులు తీసుకొని రావాలని సూచించారు. ఆసుపత్రితో పాటు పరిసరాల పారిశుద్య నిర్వహణ గురించి సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న రికార్డులు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో ఆయన సూపరిండెంట్ డాక్టర్ వీరన్నతో పాటు మరో ఇద్దరు డాక్టర్లు లక్ష్మణ్, నవత, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.

## తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పడిగె

*గూడూరు, మార్చి 12, ప్రభాతవార్త*

ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని మర్రిమిట్ట గ్రామానికి చెందిన పడిగె నాగేశ్వర్‌రావు నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారంలో ఈనెల 11న నిర్వహించిన తుడుందెబ్బ సమావేశంలో జాతీయ, రాష్ట్ర కమిటీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ ఎన్నికల సందర్భంగా తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారన్నారు. ఆదివాసీల సమస్యలపై తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన తుడుందెబ్బ జాతీయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈసం సుధాకర్, సిద్దబోయిన లక్ష్మీనారాయణలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## ఆదివాసి కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న మానుకోట నాయకులు

*మహబూబాబాద్ టౌన్,మార్చి12,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన విస్తృతస్థాయి సమావేశానికి మహబూబాబాద్ జిల్లా నుండి పాల్గొన్న టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో ఏఐసిసి ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ విక్రాంత్ బూర్య, ఆదివాసి వైస్ చైర్మన్ బెల్లయ్యనాయక్, తెలంగాణ రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్, ఎంఎల్‌సి శంకర్ నాయక్‌లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నుండి శంకర్‌నాయక్, లింగాల వీరభద్రంగౌడ్, నారాయణ నాయక్, నరేష్‌నాయక్, పవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# ఆదాయ మార్గాలతో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-పరిశుభ్రత మూవ్‌మెంట్‌గా 99 రోజుల ప్రణాళిక**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ఆదాయ మార్గాలను పెంచుకుని గ్రామాలను, పట్టణాలను అభివృద్ధి చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో సర్పంచులు, కౌన్సిలర్లుకు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విరిగిన వంగిన విద్యుత్తు పోల్స్, విద్యుత్తు వైర్లు, ఇండ్లపై నుండి వెళ్తున్న 11 కెవి విద్యుత్తు వైర్లు గుర్తించి వాటిని తొలగించాలని తెలిపారు. విరిగిన పోల్స్ స్థానంలో నూతన పోల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. 99 రోజుల ప్రణాళికలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పంచాయతిలు, మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా తయారు చేయాలని తెలిపారు. వ్యర్దాలు తొలగించాలని, మురుగు కాల్వలు పరిశుభ్రం చేయాలని తెలిపారు. ప్రజలను ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని, శిక్షణ ద్వారా ఆచరణలో అమలు చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణంలో కోతులు, కుక్కల బెడద నివారణకు స్థానిక వనరులు ద్వారా ఆదాయం సమకూర్చుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, 14 నిండి 15 సంవత్సరాలు మధ్య వయస్సున్న బాలికలు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా హెచ్ పివి వాక్సిన్ వేయించాలని తెలిపారు. జిల్లాలోని 2425 మంది బాలికలను గుర్తించామని వారందరు తప్పకుండా వాక్సిన్ తీసుకునే విధంగా అవగహన కల్పించాలని తెలిపారు. అలాగే మహిళా సంఘాలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మార్చి 6 నుండి జూన్ 12వ తేదీ వరకు శాఖల వారిగా చేపట్టాల్సిన కార్యక్రమాల షెడ్యూల్ వివరించారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి జాబితా తయారు చేసి ప్రజలకు తెలియ చేయాలని తెలిపారు. ఈ నెల 3వ తేదీన రా ముఖ్యమంత్రి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. గ్రామాలు, పట్టణంలో సర్పంచు లు, చైర్మన్లు ఈ కార్యక్రమాన్ని ఒక మూవ్ మెంట్ లాగా చేసి పరిశుభ్ర గ్రామాలు, పట్టణాలుగా తయారు చేయాలని స్పష్టం చేశారు. అన్ని గ్రామాల సర్పంచు లకు, మున్సిపల్ చైర్మన్ కు 99 రోజుల కార్యక్రమం షెడ్యూల్ ఇచ్చామని తుచ తప్పక పాటించాలని తెలిపారు. అనంతరం పంచాయతి, మున్సిపల్, వైద్య, పోలీస్, రవాణా, సంక్షేమ శాఖల అధికారులు, వ్యవసాయ, ఎక్సైజ్, విద్యా, యువజన సర్వీసులు క్రీడల శాఖ, అటవీ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ఌ, ఆర్డిఓ హరికృష్ణ, ఎస్పీ నరేష్ కుమార్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో అన్ని విభాగాలు భాగస్వామ్యం కావాలి

**-రాష్ట్ర మంత్రి సీతక్క**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99రోజుల ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గురు వారం మహబూబాబాద్‌లోని పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా కలెక్టర్ స్నేహశబరీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్, ఎమ్మెల్యే మురళినాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులు పాల్గొని మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ దేశంలో ఆదర్శపంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రతి గ్రామ సర్పంచ్ కృషిచేయాలన్నారు. దేశానికి పట్టుకొమ్మలే గ్రామాలు అని గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 600కోట్లు కేటాయించిందని, మరో 1200కోట్లు రావాల్సి ఉందన్నారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం వెయ్యిమూడు కోట్లు కేటాయించిందన్నారు. 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను దృష్టిలో ఉంచుకొని సర్పంచ్‌లకు, పురపాలక కౌన్సిలర్లకు, 12శాఖలపై అవగాహన కల్పించడానికి ఈ శిక్షణ ఏర్పాటు చేశామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99రోజుల ప్రణాళికలో భాగంగా జిల్లాలో పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, పక్కా ప్రణాళికతో జిల్లా యంత్రంగా సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, అనిల్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ జ్యోతి, వైస్‌చైర్మన్ సోమయ్య, జెడ్పిసీఈవో పురుషోత్తం, జిల్లా అధికారులు, సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వనరులు లేని చోట అవకాశాలు సృష్టిస్తాం

**మంత్రి సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



అవకాశాలు, వనరులు లేని ప్రాంతాల్లో కొత్త సౌకర్యాలను సృష్టించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. పేదలకు ఆహారం, నివాసం, విద్య వంటి మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా వారి జీవన స్థితి మెరుగుపడుతుందని ఆమె పేర్కొన్నారు. గురువారం ఏటూరునాగారం మండలం గుర్రాలబావి గ్రామంలో హైదరాబాద్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన కంటైనర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో శాశ్వత భవనాల నిర్మాణానికి అనుమతులు లేని చోట ప్రత్యామ్నాయంగా కంటైనర్ స్కూళ్లు, ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 25 సంవత్సరాల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన సల్వాజుడుం ఘర్షణల కారణంగా ఈ ప్రాంతానికి వలస వచ్చిన కుటుంబాలకు విద్య, విద్యుత్, తాగునీటి వంటి కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని మంత్రి చెప్పారు. గతంలో చెట్ల కింద లేదా శిథిలావస్థలో ఉన్న భవనాల్లో చదువుకునే పిల్లలకు ఇప్పుడు సురక్షిత వాతావరణంలో చదివే అవకాశం కల్పించడం సంతోషకరమని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన ఈసీఐఎల్ సంస్థ ప్రతినిధులు, అధికారులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఏటూరునాగారం ఏఎస్పీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, డీఈవో సిద్ధార్థ రెడ్డి, ఈసీఐఎల్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## పలిమెల ప్రగతికి 'ప్రజాపాలన' బాట

**-కలెక్టర్‌ను కోరిన సర్పంచ్‌లు**

**-త్వరలో పలిమెల పర్యటన.. అభివృద్ధికి భరోసా..**

**-కలెక్టర్ రాహుల్ శర్మ హామీ**

పలిమెల, మార్చి 12, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అత్యంత వెనుకబడిన, మారుమూల ప్రాంతమైన పలిమెల మండల అభివృద్ధి కోసం స్థానిక ప్రజాప్రతినిధులు గళమెత్తారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పలిమెల మండల సర్పంచ్‌లు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి తమ మండల సమస్యలను ఏకరువు పెట్టారు. -సమస్యల సుడిగుండంలో పలిమెల...

మండలకేంద్రం సహా పలు గ్రామాలు మౌలిక వసతులకు దూరంగా ఉన్నాయని, ముఖ్యంగా రవాణా, సాగునీరు, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల కల్పనలో పలిమెల వెనుకబడి ఉందని సర్పంచ్‌లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 99 రోజుల గ్రామాల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా తమ మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

**-కలెక్టర్ సానుకూల స్పందన...**

సర్పంచ్‌ల విన్నపానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సానుకూలంగా స్పందించారు. పలిమెల మండలంపై తనకు ప్రత్యేక అవగాహన ఉందని, త్వరలోనే స్వయంగా మండలాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి కార్యక్రమాల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

**-కలిసికట్టుగా సర్పంచ్‌ల పోరు...**

ఈ విన్నపం చేసిన వారిలో పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతితో పాటు మండలానికి చెందిన ఇతర సర్పంచ్‌లు వైకుంఠం, రాజబాపు, రాజు, మంజుల, అనూష, రుకున, స్వరూప తదితరులు ఉన్నారు. 'పలిమెల మండలం ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఇప్పుడున్న 99 రోజుల ప్రగతి ప్రణాళిక ద్వారా మా గ్రామాల్లో మార్పు వస్తుందని ఆశిస్తున్నాం. కలెక్టర్ గారు పర్యటిస్తానని చెప్పడం మాకు కొండంత ఆశను కలిగిస్తోంది'.

**-జవ్వాజి పుష్పలత-తిరుపతి, సర్పంచ్.**

## నేడు మహాదేవపూర్ మండలంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

**-కాళేశ్వరంలో మ్యూజియం, బీటీ రోడ్డు అన్నదాన సత్రం ప్రారంభోత్సవం**

**-ఈఓ కార్యాలయంలో గోదావరి పుష్కరాల పనులపై రివ్యూ మీటింగ్..**

మహాదేవపూర్, మార్చి 12, ప్రభాతవార్త



నేడు మహదేవపూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పర్యటించనున్నారు. మహదేవపూర్ గ్రామంలోని గిరిజన కమ్యూనిటీ హాల్ వద్ద ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవం నిర్వహించనున్నారు. కాళేశ్వరంలో మ్యూజియం బీటీ రోడ్డు అన్నదాన సత్రం ప్రారంభోత్సవం ఉదయం 11 గంటలకు కాళేశ్వరం వద్ద 22 కోట్లతో 7 కిలోమీటర్లు కాళేశ్వరం నుండి పలుగుల వరకు నిర్మించబోతున్న డబల్ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. గంటలకు కాళేశ్వరం 1.20 కోట్లతో మ్యూజియం శంకుస్థాపన, ఆది ముక్తీశ్వర దేవస్థానం నుండి సరస్వతి ఘాట్ వరకు 2 కోట్ల 38 లక్షలతో బీటీ రోడ్డు కోటి 55 లక్షలతో నిర్మించిన అన్నదాన సత్రం ప్రారంభం చేయనున్నారు. రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా నిర్వహించే పనులపై అధికారులతో ఈఓ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలోనే కాళేశ్వరం, అన్నారం, ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి పత్రాలు అందజేయనున్నారు.

## సాగునీటి కొరత లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వేసవి కాలంలో రైతులకు సాగునీటి కొరత లేకుండా చెరువులు, కుంటలు, లిఫ్టులు మరియు ప్రాజెక్టు కాలువల ద్వారా నీరు సమృద్ధిగా అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో వేసవి కాలంలో పంటలకు సాగునీటి లభ్యతపై రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ మరియు మార్కెటింగ్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు జిల్లాలో చెరువులు, కుంటలు, లిఫ్టులు మరియు ప్రాజెక్టు కాలువల ద్వారా అందుబాటులో ఉన్న నీటి పరిస్థితులను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సాగునీటి వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ నీటి వృథా జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రైతులకు అవసరమైన సాంకేతిక సమాచారం, సూచనలు అందించేందుకు వ్యవసాయ మరియు ఉద్యాన శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. అక్రమంగా నీటి వినియోగం జరగకుండా పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఏఎస్పీ నరేష్ కుమార్, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ మరియు మార్కెటింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వదంతులు నమ్మవద్దు.. నిత్యావసరాలకు కొరత లేదు...

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రస్తుతం జరుగుతున్న ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధం నేపథ్యంలో కొంతమంది దళారులు పెట్రోల్, డీజిల్, గ్యాస్ మరియు ఇతర నిత్యావసర సరుకులు కొరత ఏర్పడుతాయని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నట్లు గమనించబడిందని జిల్లా ఎస్పీ సంకీర్త్ అన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ జిల్లా ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. భూపాలపల్లి జిల్లాలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ మరియు ఇతర నిత్యావసర సరుకులు సరిపడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాబట్టి ఎలాంటి వదంతులను నమ్మి అవసరానికి మించి పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్లు లేదా ఇతర నిత్యావసర సరుకులు నిల్వ చేసుకోవద్దని జిల్లా ప్రజలను కోరారు. అవసరానికి మించి సరుకులు నిల్వ చేయడం, అక్రమంగా నిల్వ చేసి అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలు నిత్యావసర వస్తువుల చట్టం కింద నేరంగా పరిగణించబడతాయని తెలిపారు. అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అందువల్ల జిల్లా ప్రజలు ఎలాంటి సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా ఉండి, అవసరమైనంత మాత్రమే నిత్యావసర సరుకులను కొనుగోలు చేయాలని భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రకటించారు.




## శాంతియుత వాతావరణంలో రంజాన్ పండుగ జరుపుకోవాలి..

**-విద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు**

**-మహదేవపూర్ పీస్ కమిటీ సమావేశంలో కాటారం డిఎస్పీ సూర్యనారాయణ**

మహదేవపూర్, మార్చి 12, ప్రభాతవార్త




రంజాన్ పండుగను కులమతాలకు అతీతంగా, శాంతియుత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలని కాటారం డీఎస్పీ ఏ. సూర్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో రంజాన్ పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన 'పీస్ కమిటీ' సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. పండుగ పూట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా కులం, మతం లేదా వర్గాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టినా, అసత్య సందేశాలను ఫార్వార్డ్ చేసినా ఉపేక్షి ంచేది లేదని హెచ్చరించారు. అటువంటి వారిని గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, అందరూ చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. మహాదేవపూర్ సీఐ ఎన్. వెంకటేశ్వర్లు, మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలు సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మహాదేవపూర్ మండలంలోని హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

కొడిమ్యాల, ప్రభాతవార్త:

కొడిమ్యాల మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులు రాబోయే బోర్డు పరీక్షలను సౌకర్యవంతంగా రాయడానికి అవసరమైన విద్యా సామగ్రి అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ ప్రశాంత్ రెడ్డి తన స్వంత ఖర్చుతో పరీక్ష ప్యాడ్‌లను కొనుగోలు చేసి గ్రామ సర్పంచ్ అంజయ్య చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉపసర్పంచ్ ప్రశాంత్ రెడ్డి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకూ, గ్రామానికీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. సర్పంచ్ అంజయ్య మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందించడం వల్ల వారు మరింత ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయగలరని అన్నారు. పాఠశాల సిబ్బంది ఉపసర్పంచ్ ప్రశాంత్ రెడ్డి చేసిన సహాయాన్ని అభినందిస్తూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి స్థానిక నాయకులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంచాయతీ కార్యదర్శి, నాయకులు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా పరీక్షలకు ముందు అవసరమైన పరీక్ష ప్యాడ్‌లు అందించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.




## మృతుని కుటుంబానికి చిన్ననాటి స్నేహితుల ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణం లోని ఇందిరా నగర్ కు చెందిన గుండెటి విజయ్ హైదరాబాదులో గత కొద్ది రోజుల కిందట జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా వారి కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు ఆర్థిక చేయూతను అందించి ఆ కుటుంబానికి భరోసా కల్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు కుటుంబ సభ్యులను కలిసి 45,100రూపాయల నగదును చిన్ననాటి మిత్రులు, మిత్ర బృందం చేశారు. విజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రడాగా సానుభూతి ఉంటారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు మూసుకు తిరుపతిరెడ్డి, సంబోజి సునీల్, బట్టు రాజు, తుమ్మ శీను, నల్లి శేఖర్, అనిల్, బత్తుల నర్సింగం, అంజి, శ్రావణ్, మధు, మహేష్, సతీష్, బాలి వేణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 13 న మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 13 నుండి మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు ఉదయం 9:30 నుండి నిర్వహిస్తామని మండల విద్యాధికారి పి మోహన్ తెలిపారు. చొప్పదండి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మూడో తరగతి చదువుతూ 1.9.2017 నుండి31.8.2018 మధ్యలో జన్మించి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలకు అర్హులు. తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ కు పంపడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9:30 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు చొప్పదండి మైదానంలో మండల ఎస్జిఎఫ్ సెక్రటరీ కే కృష్ణ వద్ద రిపోర్టు చేయాలని సూచించారు

## వివాహానికి ఇప్పశ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాట్నాపల్లి గ్రామంలోని ఒక నిరుపేద వివాహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండగట్టు ఉత్సా కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయుటలు అందించారు ఈ మేరకు సందన వేణి లక్ష్మీ ్మ మల్లయ్య దంపతుల కూతురు రవళి వివాహ వేడుకలకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రత్యేకంగా అభినందించారు

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, ప్రభాతవార్త :



మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హైదరాబాద్ గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు.

# అంతర్ జిల్లా కరెంట్ మోటార్ల దొంగల ముఠా అరెస్ట్

**71 కరెంట్ మోటార్లు, రెండు వాహనాలు స్వాధీనం**




**హన్మకొండ బ్యూరో.మార్చి 12(ప్రభాత వార్త)**

వ్యవసాయ బావు లు, కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను వరంగల్ సిసిఎస్ పోలీసులు కమలాపూర్ పోలీసులతో కలిసి అరెస్ట్ చేశారు. ఈ కేసులో 7 మంది నిందితులను పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.6,60,000 విలువ గల 71 కరెంట్ మోటార్లు, దొంగతనాలకు ఉపయోగించిన ఒక ఆటో ట్రాలీ,ఒక కారు, 3 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టైన నిందితులుసిరిగిరి ప్రసాద్ (26) - తారకరామా కాలనీ, ఓదెల గ్రామం, పెద్దపల్లి జిల్లామోతే రాజు (25) - భగత్ సింగ్ నగర్, చున్నంబట్టి కాలనీ, మంచిర్యాటేకు నవీన్ - ప్రగతి నగర్, ఎన్టిపిసి, గోదావరిఖనిమోటం తిరుపతి - గాంధీ నగర్, మంచిర్యాల టౌన్వారణాసి లక్ష్మణ్ (26) - ఎన్టీఆర్ నగర్, మంచిర్యామోటం నరేష్ (25) - గాంధీనగర్, మంచిర్యావస్తం భీమేష్ (28) - భగత్ సింగ్ నగర్, మంచిర్యాదొంగతనాలకు పాల్పడిన విధానంపోలీసుల విచారణలో నిందితులు మద్యం సేవనానికి అలవాటు పడి తమ జల్సాల కోసం సులభంగా డబ్బు సంపాదించేందుకు వ్యవసాయ బావులు మరియు కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలించి అమ్ముకుంటూ వచ్చినట్లు వెల్లడైంది.గత నేర చరిత్రనిందితులు గతంలో కూడా కరీంనగర్, రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్లు దొంగిలించిన కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.మొత్తం 71 మోటార్ల దొంగతనందర్యాప్తులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కమలాపూర్, దామెర పోలీస్ స్టేషన్ల పరిధిలో 34 మోటార్లు, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కేశవపట్నం, సైదాపూర్, ఇల్లంతకుంట ప్రాంతాల్లో 36 మోటార్లు, భూపాలపల్లి జిల్లా రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ దొంగిలించినట్లు తేలింది.ప్రత్యేక బృందాల దర్యాప్తువరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్, ఆదేశాల మేరకు సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత , ఏసీపిలు పీ. సదయ్యా, ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు.వంగపెల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిందితులు ఆటో ట్రాలీ మరియు కారులో వస్తుండగా పోలీసులు అడ్డుకుని పట్టుకున్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు పరకాల ప్రాంతంలోని ఒక ఇంటిలో దాచిపెట్టిన మరికొన్ని మోటార్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.పోలీసులకు అభినందనలుఈ కేసును ఛేదించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్లు ఎ. రాఘవేందర్, కె. రామకృష్ణ, కమలాపూర్ ఇన్స్పెక్టర్ నవీన్, ఐటి కోర్ టీమ్ తితివీ మొహమ్మద్ సల్మాన్ పాషా, శ్రీ। శ్రీనివాస రాజు, హెడ్ కానిస్టేబుళ్లు నసీమ్ హమ్మెద్, కె. మహేశ్వర్, వి. జంపయ్యా, కానిస్టేబుళ్లు విశ్వేశ్వర్, వంశీ, వినోద్, కమలాపూర్ ఎస్. ఐ దిలీప్ మరియు సిబ్బందిని సెంట్రల్ జోన్ డీసీపీ అభినందించారు.

# జెడ్ పి హెచ్ ఎస్ దేవునూర్ లో వీడ్కోలు సమావేశం

**ధర్మసాగర్ మార్చి 12 (ప్రభాతవార్త ):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం జెడ్పిహెచ్ఎస్ దేవునూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సునంద అధ్యక్షతన గురువారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సునంద ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువు చాలా ముఖ్యమైనదని విద్యార్థులు తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి విద్య చాలా అవసరమని అన్నారు మంచి క్రమశిక్షణతో సమాజంలో మంచి పౌరులుగా ఉంటూ తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని సమాజంలో బాధ్యతగా పౌరులుగాఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి పద్మజ భాస్కర్ శర్మ రామచంద్రారెడ్డి యోగిత ప్రీతి పాల్గొన్నారు.

# ఆత్మ పథకం రైతు శిక్షణ కార్యక్రమం

**కాజిపేట్ మండల్ మార్చి12(ప్రభాతవార్త)**




కాజీపేట మండలం కడిపికొండ రైతు వేదికలో ఆత్మ ప్రాజెక్ట్ సౌజన్యంతో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ సీనియర్ శాస్త్రవేత్త రాములు, మండల వ్యవసాయ అధికారి, సంతోష్, హనుమకొండ ఉద్యాన శాఖ అధికారి,సుస్మిత, కాజీపేట మండల వ్యవసాయ విస్తరణ అధికారులు,భరత్, సంధ్య, శ్వేత, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి సేంద్రియ వ్యవసాయం లో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, భూసారాన్ని పెంచడం, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడం, ప్రకృతి వ్యవసాయంపై పంట విధానాలు తెలియజేశారు. వరిలో ఉపయోగించే రకాలపైవివరించారు.కొత్త సాగు విధానాలు, విత్తన శుద్ధి యాంత్రీకరణపై అవగాహన. నానో యూరియా, నానో డీఏపీ, వినియోగం గురించితెలియపరిచారు.ఉద్యాన శాఖ ద్వారా అమలై ఆయిల్ పాము యొక్క సాగు గురించివివరించారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ చైర్మన్,సర్పంచులు,ఉప సర్పంచులను శాలువాతో ఘనంగా సన్మానం

**కాజిపేట్ మండల్ మార్చి12(ప్రభాతవార్త)**



)ఫాతిమా మాత ఉత్స వాలను పురస్కరించుకొని నూతనంగా ఎన్నిక కాబడినటువంటి కతోలిక సంఘమునకు చెందిమున్సిపాలిటీ చైర్మన్,సర్పంచులు ఉప సర్పంచులను ఘనంగా సన్మానించారు. వారికి దేవుని యొక్క ఆశీస్సు లు ఎల్లవేళలా వారి నాయకత్వానికి ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. వరంగల్ పీఠం పాలనాధికారి, ఫాదర్,విజయ్ పాల్ ఫాతిమా నగర్ విచారణ గురువులు, ఫాదర్, మర్రెడ్డి, ఇతర గురువులు అందరు కలిసి వీరందరి కోసం ప్రార్థనలు చేశారు. ఈకార్యక్రమంలో కతోలిక సంఘమునకు చెందిమున్సిపాలిటీ చైర్మన్,సర్పంచులు ఉప సర్పంచులను తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ ఉపాధ్యాయునిపై ఫోక్స్ కేసు

**.హన్మకొండ బ్యూరో.మార్చి 12. (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా పట్టణ కేంద్రంలోని బట్టుపల్లి గ్రామ లో గల ఎస్సా ర్ ప్రైమ్ స్కూల్ ఉపాధ్యాయిని పై సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫోక్స్ కేసు గురువారం నమోదయింది. దాని వివరాలు ఇలా ఉన్నాయి ఎస్సా ర్ ప్రేమ్ స్కూల్లో డాన్స్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న టీచర్ పాఠశాల విద్యార్థిని పై అసభ్యంగా ప్రవర్తించడం చిల్లర చేష్టలు వెకిలి ప్రవర్తన గమనించిన విద్యార్థిని ఆమె తల్లిదండ్రులకు తెలియజేసింది. అట్టి విషయమై తల్లిదండ్రులు పాఠశాల యజమాన్యంను ప్రశ్నించగా వారి వద్ద సరైన సమాధానం రాకపోవడంతో వెంటనే హన్మకొండలోని సుబేదారి పోలీస్ స్టేషన్లో డాన్స్ మాస్టర్ పై ఫిర్యాదు చేయగ సుబేదారి పోలీసులు గురువారం ఫోక్స్ కేసు నమోదు చేశారు

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**గుర్రంపోడు, మార్చి 12 ప్రభాతవార్త :**

మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన కామల్ల ప్రసాద్ అకాల మరణం చెందగా, ఆ మిత్రుడి కుటుంబం రోడ్డున పడకుండా 200001 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ వంతు బాధ్యతగా అండగా నిలిచారు. గుర్రంపోడు మండలం కోపోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200001 గుండెపోటుతో మృతి చెందారు

# ఫాతిమా మాత భక్తులకు, ఓరుగల్లు ప్రజలందరికి హృదయపూర్వక ఆహ్వానం

**కాజిపేట్ మండల్ మార్చి12(ప్రభాతవార్త)**



ఫాతిమా నగర్ లోని రోమన్ క్యాథలిక్ ఫాతిమా మాత ఉత్స వాలు ఘనంగా ప్రారంభించారు. గత 73 సంవత్స రములుగా దేవుని తల్లి మరియమాత వరంగల్ పీఠ ఇతర ప్రాంతముల నుండి దేవుని సహాయం కోరుతూ దేవుని ప్రార్థించుచున్న వారలపై తన దీవెనెలు కురిపిస్తూఆదరించుచున్నది. భారమైన జీవితాలు జీవించే వారందరిని చేరదీస్తూ అనునిత్యము అండగాఉంటూ మనల్ని తన కుమారుని వద్దకు నడిపించుచున్నది తల్లిని గౌరవించని మనిషి మనిషేనా? ఫాతిమా మరియా దేవుని చేత, దేవ దూతల చేత స్తుతించబడి గౌరవించబడినది.కాబట్టి వరంగల్లు పీఠ పాలకురాలైన ఫాతిమా మాత తిరునాళ్ళ సందర్భముగా దేవుని ప్రార్థించుటకు, మరియ తల్లి సహాయం పొందుటకు ఇదొక చక్కని అవకాశం. జపమాల ప్రార్థన ద్వార మన జీవితాలను అద్భుతాలమయం చేసుకుందాం. ఫాతిమా కెథిడ్రల్ దేవుని వరాలకు, స్వస్థతలకు నిలయం, పోర్చుగల్ దేశము నుండి కొని వచ్చిన ఫాతిమా మాత స్వరూపము కొలువైన ఆలయమే మన ఫాతిమా కెథిడ్రల్, అనాటి నుండి ఈనాటి వరకు ఆ తల్లి ఆర్తుల మొరలు ఆలకిస్తూ రోగులను స్వస్థపరుస్తూ మానసిక వేదనలు అనుభవించు వారిని దీవిస్తూ బహుగా ఆశీర్వదిస్తుంది.

# మద్యం మత్తులో పోలీసులపై దాడి

**ధర్మసాగర్ మార్చి 12 (ప్రభాతవార్త)**

మద్యం మత్తులో పోలీసులపై దాడి చేసిన వైనం ధర్మసాగర్ మండలం జరిగినది వివరాలకు వెళితే గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో ధర్మసాగర్ ఎస్సై ఎల్ దిలీప్ తో పాటు కానిస్టేబుల్స్ సిహెచ్ రవికుమార్, కే నరేష్ మరియు ఏ సతీష్ హోంగార్డు లు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ముందు వాహనాలు తనిఖీ చేయుచుండగా మద్యం బాగా సేవించి వాహనం నడుపుతున్న ఇద్దరు వ్యక్తులు పుట్ట సుమంత్ తండ్రి శ్రీనివాస్ వయసు 25 సంవత్స రాలు ,పుట్ట శ్రీనివాస్ తండ్రి పుట్ట పెద్ద వెంకటయ్య వయసు 55 సంవత్స రాలు పోలీస్ స్టేషన్ ముందుకు రాగా సదరు కానిస్టేబుల్స్ వారిని ఆపి చెక్ చేస్తుండగా తాగిన మైకంలో మమ్మల్ని ఆపుతావా అంటూ కానిస్టేబుల్స్ రవికుమార్ నరేష్ మరియు సతీష్ లపై తీవ్ర పదజాలంతో బూతులు తిడుతూ వారిపై దాడి చేసి తలమీద కొట్టడం జరిగింది.వెంటనే ఎస్ఐ దిలీప్ వారిని వారించి వారికి బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా వన్ 138 మిల్లీగ్రామ్స్ వచ్చినట్టు తెలిసింది.వెంటనే దాడికి గురైన సదరు కానిస్టేబుల్స్ అదే స్టేషన్లో వారిపై ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ వారిని అదుపులోకి తీసుకొని ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# చైతన్యం ద్వారానే వినియోగదారుల మోసాలను అరికట్టవచ్చు

**హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**మార్చి 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్స వం సందర్భంగా హనుమకొండ జిల్లా కన్స్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధ్యక్షుడు డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ రచించిన వినియోగదారుల హక్కుల చైతన్య కరపత్రికను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆవిష్కరిస్తూ, రతన్ సింగ్ ఠాగూర్ గత 40 సంవత్స రాలుగా వినియోగ దారుల హక్కుల కోసం ఎన్నో చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈనాటి ఈ కరపత్రంలో ,"వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 2009" వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం మోస మోసపూరిత ప్రకటనలు (ఇందులో పాల్గొన్న సెలబ్రిటీలపై జరిమానా మరియు జైలు శిక్ష తదితరాంశాలు) హానికరమైన కల్తీలు ,ఆన్లైన్ విక్రయాలు మరియు మోసాలను వినియోదారులు ఈ చట్టం ద్వారా తమకు తాము ఎలా కాపాడుకోవాలో సవివరంగా ఈ కరపత్రంలో రూపొందించడం జరిగిందని. మీరు ఈ 78 సంవత్స రముల వయసులో కూడా సమాజ చైతన్యవంతమైన కార్యక్రమాలు చేస్తున్నందుకు అభినందిస్తున్నానని కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టంపై ఆహ్వాన కలిగి మిమ్ములను మీరు రక్షి ంచుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ వరంగల్ జిల్లా ఎన్ఎస్ఎస్ అధికారి మరియు స్టేట్ కన్స్యూమర్ క్లబ్స్ కోఆర్డినేటర్ కొడిమాల శ్రీనివాసరావు, విజిలెన్స్ కమిటీ మెంబర్ బండ కాళిదాస్, కన్స్యూమర్ ఆక్టివిటీస్ డాక్టర్ జగదీష్ ప్రసాద్,